# కరీంనగర్ వార్త

మంగళవారం 14, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు


## కంటి వెలుగు క్యాక్రమంను అందరూ సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు



2లో..

# తీరనున్న.. ఆకలి బాధలు




**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** పదో తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. 2022, డిసెంబర్ మొదటి వారం నుండి రోజు రెండు గంటలు ప్రత్యేక తరగతులు నిర్వహించేలా షెడ్యేల్ నిర్వహించి అమలు చేస్తున్నారు. పాఠశాల సమయానికి ముందు గంట సేపు, పాఠశాల ముగిసిన అనంతరం మరో గంటసేపు సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. అల్పాహారం అందకపోవడంతో విద్యార్థులు ఆకలి మంటలతో ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం ఎలాంటి అల్పాహారం ఇవ్వకపోవడంతో విద్యార్థులు నీరసపడుతున్నారు. చదువుపై ఏకాగ్రత ఉండడం లేదు. దీంతో ప్రత్యేక తరగతుల నిర్వహణ సమయంలో విద్యార్థులకు అల్పాహారం అందజేయాలని నిర్ణయించింది. నిధులు మంజూరు చేసింది. ఈ నెల 15 నుండి ఏప్రిల్ 1 వరకు అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

**రేపటి నుండి పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం నిధులు విడుదల చేసిన ప్రభుత్వం**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో భాగంగా ఒక వైపు ప్రభుత్వం మరోవైపు విద్యాశాఖ ఉన్నతాధికారులు అనేక చర్యలు తీసుకుంటున్నారు. విద్యా వ ్యవస్థలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టి అందజేస్తున్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో



2 లో..





## కొండగట్టు అభివృద్ధికి బండి రూపాయి తీసుకరాలేదు

- అంజన్న ఆలయ అభివృద్ధి 100 కోట్లు మంజూరు చేసిన సిఎం
- చేతనైతే 200 కోట్లు బండి సంజయ్ తెప్పించాలి
- అసలైన హిందూ వాది ముఖ్యమంత్రి కేసీఆర్
- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ సవాల్

2 లో..

**మల్యాల, ప్రభాత వార్త:** సిఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఆధ్యాత్మికం రంగాల వైపు కూడా దృష్టి సారించి ఆలయ అభివృద్ధికి వేల కోట్ల రూపాయలను మంజూరు చేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆలయానికి కేసీఆర్ హామీ ఇచ్చిన మేరకు 100 కోట్లను మంజూరు చేశారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు.



## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.

2 లో..



## మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో ఎల్‌డిఎస్ సంస్థ ప్రతినిధి బృందం భేటీ

16వ పేజీలో...



# తీరనున్న ఆకలి బాధలు

మొదటి పేజీ తరువాయి...

2022–23 విద్యా సంవత్సరంలో 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి విద్యార్థులు ఆంగ్ల భాష పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. నూతన బోధనా పద్దతులు అవలంభించేలా విద్యార్థులకు సులభంగా అర్ధమయ్యే రీతిలో బోధన చేసేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ సమర్థవంతంగా అమలుపరుస్తుంది. అంతే కాకుండా పాఠశాలల్లో కార్పొరేట్ తరహాలో సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో మన ఊరు మన బడి పథకం ప్రవేశపెట్టారు. ప్రభుత్వం నాధులు కూడా మంజూరు చేసింది. పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు మన ఊరు – మన బడి పథకం కింద పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నెలాఖరు నాటికి పనులన్నీ పూర్తిగావించి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చే విధంగా కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేసేలా చర్యలు తీసుకుంటుంది. దీంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు గాను ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. 2019లో కరోనా కారణంగా వరుసగా రెండు విద్యా సంవత్సరాలు వార్షిక పరీక్షలు నిర్వహించకుండానే ఇంటర్నల్ మార్కుల ఆధారంగా విద్యార్థులను పాస్ చేశారు. గడిచిన విద్యా సంవత్సరంలో 70 శాతం సిలబస్‌తోనే వార్షిక పరీక్షలు నిర్వహించారు. 50 శాతం ఛాయిస్ ఇవ్వడంతో విద్యార్థులకు ఉపశమనం కలిగింది. దీంతో పరీక్షలు మంచిగా రాసి ఉత్తీర్ణులయ్యారు. ఈ విద్యా సంవత్సరం జూన్ నెల నుండే తరగతులు నిర్వహిస్తూ 100 శాతం సిలబస్ పూర్తిగావించారు. రివిజన్ కూడా చేస్తున్నారు. వార్షిక పరీక్షల్లో నూరు శాతం సిలబస్‌తో ఈ ఏడాది ప్రశ్నాపత్రాలు ఇవ్వనున్నారు. ఈ క్రమంలో పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పరీక్షలకు సిద్దం చేస్తున్నారు. 2022, డిసెంబర్ మొదటి వారం నుండి రోజు రెండు గంటలు ప్రత్యేక తరగతులు నిర్వహించేలా షెడ్యూల్ నిర్వహించి అమలు చేస్తున్నారు. పాఠశాల సమయానికి ముందు గంట సేపు, పాఠశాల ముగిసిన అనంతరం మరో గంటసేపు సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. అల్పాహారం అందకపోవడంతో విద్యార్థులు ఆకలి మంటలతో ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం ఎలాంటి అల్పాహారం ఇవ్వకపోవడంతో విద్యార్థులు నీరసపడుతున్నారు. చదువుపై ఏకాగ్రత ఉండటం లేదు. దీంతో ప్రత్యేక తరగతుల నిర్వహణ సమయంలో విద్యార్థులకు అల్పాహారం అందజేయాలని నిర్ణయించింది. నిధులు మంజూరు చేసింది. ఈ నెల 15 నుండి ఏప్రిల్ 1 వరకు అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కొక్క విద్యార్ధికి రోజుకు రూ.15 చొప్పున వెచ్చించి అల్పాహారం అందించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అల్పాహారానికి మంజూరైన నిధులు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఏప్రిల్ 3 నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నందున ఫిబ్రవరి 15 నుండి ఏప్రిల్ 1 వరకు అల్పాహారం అందజేయనున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల దాతలు ముందుకు వచ్చి కొంత మేరకు అల్పాహారం అందిస్తున్నప్పటికీ ఎక్కువ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందడం లేదు. ఈ క్రమంలో ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు తీసుకున్న నిర్ణయం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### కంటి వెలుగు కార్యక్రమంను అందరూ

# సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు

మొదటి పేజీ తరువాయి...



పెద్దపల్లి జిల్లా బ్యూరో/పెద్దపల్లి, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమంలో అందరూ పాల్గొని కంటి పరీక్షలు ఉచితంగా చేసుకొని నివారించదగ్గ కంటి సమస్యలను దూరం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు అన్నారు. సోమవారం స్థానిక రంగంపల్లిలోని కోర్టు ఆవరణలో కోర్టు సిబ్బందికి, న్యాయవాదులకు, వారి కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంటి వెగులు కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు పాల్గొన్నారు. కంటి వెలుగులో పూర్తి ఉచితంగా కంటి పరీక్షలు చేయడంతోపాటు అవసరమైన వారికి అద్దాలు, మందులు అందించడం జరిగిందని, అలాగే అవసరమైన వారికి మెరుగైన శస్త్ర చికిత్సల కోసం వైద్య నిపుణుల సలహాలు, సూచనలు అందించడం జరిగిందని తెలిపారు. ఉద్యోగులందరూ కూడా విధి నిర్వహణ సక్రమంగా నిర్వహించడంతోపాటు ఆరోగ్యం మీద శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.నాగరాజు అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.సురేష్‌బాబు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, న్యాయమూర్తులు, ఇతర న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు, కోర్టు సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కొండగట్టు అభివృద్ధికి బండి రూపాయి తీసుకరాలేదు

మొదటి పేజీ తరువాయి...



సోమవారం ఆయన కొండగట్టు లో సిఎం పర్యటన ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, ఎస్పి భాస్కర్, అదనపు కలెక్టర్లు మకరందం, లత లతో కలిసి ఆలయంలో పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... ఎంతో మహిమాన్విత శక్తి కలిగి 600 సంవత్సరాల చరిత్ర గల కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని తాను సిఎం ని కోరిన మేరకు సిఎం అందుకు స్పందించి హామీ ఇచ్చారని, సిఎం నిధులు మంజూరు చేయడం పట్ల కేసీఆర్‌కి జీవితాంతం రుణపడి ఉంటానని ఆయన అన్నారు. ఇచ్చిన హామీ నేరవేర్చడానికి కొండగట్టుకు సిఎం పర్యటనకు వస్తున్నారని అన్నారు. ఇచ్చిన హామీ నేరవేర్చడానికి కొండగట్టుకు సిఎం పర్యటనకు వస్తున్నారని అన్నారు. ఆలయానికి కేంద్రం నుండి ఒక్క రూపాయి బండి తీసుకురాని ఎంపి బండి సంజయ్ నిజమైన దేశ భక్తి హిందూ అయితే కేంద్రం నుండి ఆలయ అభివృద్ధికి 200 కోట్లు మంజూరు చేయించాలని ఆలయ సవాల్ విసిరారు. అంతేకాకుండా ఇప్పటికే కొండగట్టు అభివృద్ధికి 43 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని కరోనా సమయంలో కూడా విశ్వశాంతి కై అఖండ హనుమాన్ చాలీసా పారాయణం కూడా ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగిందని, రామకోటి స్తూపం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అంజన్న సన్నిధికి వచ్చి ఎన్నికల ముందు ఎందరో ముడుపులు కట్టి ఎమ్మెల్యేలు, మంత్రులు, సిఎంలు సీటు దక్కించుకున్న ఆలయ అభివృద్ధి గురించి పట్టించుకోలేదని సిఎం కేసీఆర్ హోమాలు, యాగాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యతనిచ్చి దేశంలో చరిత్ర సృష్టించేలా యాదాద్రిని అభివృద్ధి పరిచారని, ఎంతో మహిమ గల అంజన్న ఆలయాన్ని దేశంలోనే అబ్బురపరిచేలా అభివృద్ధి చేసేందుకు యదాద్రి ఆర్కిటెక్ ఆనంద సాయి ఆధ్వర్యంలో ప్రణాళికలు రూపొందించామని, వీటి పరిశీలన నిర్దేశించేందుకు శ్రీ స్వామివారి ఆలయానికి సిఎం రానున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నమ్ముకున్న వారికి కొంగు బంగారంగా అంజన్న ఆశీర్వాదం వల్ల తాను ఎన్నోసార్లు స్వామి సన్నిధికి వచ్చి ముడుపులు కట్టి ఆశీర్వాదం పొందానని, కొలిచే వారికి కొంగు బంగారం అయిన ఈ ఆలయం అభివృద్ధికి అసలు సిసలైన హిందూ దేశభక్తి గల తెలంగాణ బిడ్డ కేసీఆర్ మాత్రమేనని ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మల్యాల జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ఆలయ ఈవో వెంకటేష్, ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ త్రినాథ్, సింగిల్ విండో చైర్మన్, మార్కెట్ కమిటి చైర్మన్ నరేందర్ రెడ్డి, ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మారుతి, ధర్మకర్తలు పాల్గొన్నారు.

### ప్రజావాణి ఫిర్యాదులను

# సత్వరమే పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి...



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రంతో పాటు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వస్తారని అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో మొత్తం 19 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సత్యప్రసాద్, ఎన్ ఖీమ్యానాయక్, ఆర్‌డిఓ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్కర పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త



ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో 51 దరఖాస్తులు రాగా ఇందులో రెవెన్యూ సంబంధిత 35, ఇతర శాఖలకు సంబంధించి 16 దరఖాస్తులువచ్చినట్లు తెలిపారు. అంతకు ముందు భారతీయ రిజర్వ్ బ్యాంక్ వారిచే ముద్రించి జిల్లాకు పంపబడిన సరైన ఆర్థిక వ్యవహారమే మిమ్మల్ని కాపాడుతుంది అనే పోస్టర్‌ను కలెక్టర్, అదనపు కలెక్టర్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, జిల్లా అధికారులతో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేష్ తదితరులున్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో ప్రజావాణి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రపుల్‌దేశాయ్‌తో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సమస్యలపై వచ్చిన ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు. సోమవారం పోతారం గ్రామం, తరిగొప్పుల మండలం నుంచి రైతు తిరుపతిరెడ్డి భూసమస్యపై దరఖాస్తులు చేసుకున్నామని దరఖాస్తు పరిష్కారం చేయాలని కోరారు. అలాగే జనగామ మండలం యశ్వంతాపూర్ గ్రామంలో 97మంది యశ్వంతాపూర్‌లో రెండుపడక గదుల ఇండ్లు నిర్మించి ఇవ్వాలని దరఖాస్తు చేసుకున్నారని, అలాగే పసరమడ్ల గ్రామం నిమ్మల నర్సింగరావు రేవతి అనే దంపతులు వారి భూమిని వేరేవారు అన్యాక్రాంతం చేశారని, తమ పేరుమీద మార్పుచేయాలని నిరసన వ్యక్తం చేసి దరఖాస్తు సమర్పించారన్నారు. రఘునాథపల్లి మండలం శ్రీమన్నారాయణపురం గ్రామానికిచెందిన గంగారపు సోమయ్య, వరలక్ష్మీ తమ భూమిని అన్యాక్రాంతం చేశారని, వివారణ జరిపి రికార్డులు నమోదు చేయాలని దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

# రోలర్‌తో రోడ్డు సదును

### దుమ్ము రాకుండా వాటర్ క్యూరింగ్

మంగపేట ఫిబ్రవరి13, ప్రభాతవార్త

నాన్యత లేకుండా రోడ్డు పనులు అనే శీర్షికను వార్త పత్రికలో సోమవారం ప్రచురించడంతో వెంటనే స్పందించిన కాంట్రాక్టర్ ఉదయం రెండు వాటర్ ట్యాంకర్లు, రోడ్డు రోలర్ ఏర్పాటు చేశారు. పనులను వేగంగా చేపిస్తున్నారు. దీనిపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగపేట మండలంలోని కమలాపురం నుండి రాంనగర్ వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి ఈపనుల్లో నాణ్యత లేదని, వార్ క్యూరింగ్ లేదని, రోడ్డు పర్యవేక్షణ కరువైందని దీనిని నిరసిస్తూ రైతులు రోడ్డు పనులు అడ్డుకున్నారు. ఈసమస్యపై వార్త పత్రికలో ప్రచురితం కావడంతో అధికారుల్లో, కాంట్రాక్టర్‌లో కదలిక మొదలైంది. రోడ్డు ప్రక్కన వైండింగ్ చేసే సమయంలో కొత్త కంకరను తెచ్చి పోశారు. ఎప్పటి కప్పుడు దూజర్‌తో చదును చేస్తున్నారు. రెండు వాటర్ ట్యాంకర్‌లను ఏర్పాటు చేసి దుమ్ము లేవకుండా వాటర్ క్యూరింగ్ చేస్తున్నారు. రైతులకు రోడ్డుకు సంబందించిన ఇబ్బందులు ఏమైనా ఉంటే తమకు చెప్తే వెంటనే దానిని పరిష్కరించి సమస్య లేకుండా చూస్తామని రోడ్డు పనులు చేపిస్తున్న సూర్‌వైజర్ తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలే ప్రజలను ఆదుకుంటున్నాయి

**-- జిల్లా బిజెపి కార్యదర్శి రంగు భాస్కరాచారి**

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

ఆపదలో ఉన్నటువంటి ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలే అండగా ఉంటున్నాయని బిజెపి కరీంనగర్ జిల్లా కార్యదర్శి, గంగిపల్లి ఎంపిటిసి రంగు భాస్కరాచారి పేర్కొన్నారు. బిజెపి రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా గోస - బిజెపి భరోసా కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోరండ్ల, మన్నెంపల్లి గ్రామాల్లో సోమవారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హజరైన భాస్కరాచారి మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో కేంద్ర నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యొక్క అనాలోచిత నిర్ణయాలతో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ధరణీ పోర్టల్‌తో చాలా రైతులు, భూస్వా ములు నష్టపోతున్నారని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు విఫలమ వుతున్నారని తెలిపారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం బిజెపి కార్యకర్తలు అండగా ఉండి పోరాడాలని సూచించారు. పార్టీ సూచనల మేరకు శక్తి కేంద్రాలను పటిష్టపరచాలని తెలిపారు. బూత్‌ల వారిగా పార్టీని బలోపేతం చేయాలని అన్నారు.



కేంద్రం కల్పిస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. కార్నర్ మీటింగ్‌ల ద్వారా ప్రజల వైఫల్యాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగర్తి జగదీశ్వరా చారి, శక్తి కేంద్రాల ఇంచార్జీలు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, మావురపు సంపత్, జిల్లా ఈసీ సభ్యులు తమ్మిశెట్టి మల్లయ్య, బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, ఉపాధ్యక్షులు ఒడ్నాల రవీందర్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బోనాల మోహన్, ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఎర్రోజు లక్ష్మణ్, బూత్ కమిటి అధ్యక్షులు బొజ్జ కుమార్, వెలుగు మధు, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, కామెర రవీందర్, కందుకూరి ఈశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

## నా బార్యపిల్లల మృతికి కారణమైన గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలి

*మంథని రూరల్ - ప్రభాతవార్త*

మంథని డివిజన్‌లోని ఖమ్మంపల్లి మానేరు నదిలో నిర్మాణం చేపట్టుతున్న చెక్‌డ్యాంలో తన బార్య, కుమారుడు పడి మృతికి కారణమైన గుత్తేదారుపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని భాధితుడు బగ్గాని రవి ఒక ప్రకటనలో కోరారు. జూన్ 2021లో వరిధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్లిన తన బార్య సుమలత, కుమారుడు మనోజ్ చెక్‌డ్యాం నిరా ్మణం వద్ద ఏలాంటి ప్రమాదహెచ్చరిక బోర్డులు లేకపోవటంతో ఆ గుంటల్లో పడి మృతి చెందారని ఆయన పేర్కొన్నాడు, వీరి మృతికి కారణమైన గుత్తేదారునిపై ఫిర్యాదు చేసే్త పోలీసులు కేసు నమోదు చేయలేదన్నారు. ఇప్పటికైన జిల్లా అధికారులు స్పందించి తనకు న్యాయచేసి గుత్తేదారునిపైన చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ఆగని అక్రమ ఇసుక దందా

*రామగిరి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త*



మండలంలోని వివిధ గ్రామాల్లోకి అక్రమ ఇసుక దందా పదుల సంఖ్యాల ట్రాక్టర్ల కొద్ది కొన సాగు తుంది. అయితే ఈదందాకు మండలంలోని ఓ దళారితో పాటు అక్రమ ఇసుకను అడు కోవాల్సి న సంబంధిత కింది స్థాయి సిబ్బందే పాత్ర ధారులై తున్నారని ప్రజల్లోంచి జోరుగా వినిపింస్తోంది. అక్రమంగా ఇసుకను పదుల సంఖ్యాల ట్రాక్టర్లో నిత్యం రాత్రి వేళలో తరలిస్తూ వేల రూపాయాల ప్రభుత్వ ఆదాయంకు దళారులతో ఇసుకాసురులు గండి కొడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అయితే దీనిని అడుకోవాల్సి న సంబంధిత ప్రత్యేక విభాగంలోని ఒకరొద్దరు కింది స్థాయి సిబ్బందిని ఈదందాలో పాత్రాధారులుగా కొనసాగిస్తూ అడ్డు అదుపు లేకుండా అక్రమ ఇసుక దందా మత్తారం, పోతారం, గోపాల్‌పూర్, ఖమ్మపల్లి, గుంజపడుగు, తదితర గ్రామాల్లోంచి నిత్యం దందా చేస్తున్నారని ప్రజల్లోంచి వినిపింస్తోంది ఇప్పటికై సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేకావిభాగంలోని ఒక్కరిద్దరు పాత్రా ధారలను, అదే విధంగా దళారి దందాను అడ్డుకట్టు వేసి ఇసుకాసురులు కలిసి ప్రభుత్వంకు ఆదాయంకు కొడుతున్నా గండిని అడ్డుకుంటారో, అదే విధంగా ప్రభుత్వంకు ఆదాయంను పెంచే విధంగా అంకితభావంతో ఇకనుంచైనా పనిచేస్తారో చూడాలి,


## ప్రమాదవశాత్తు గాయపడి చికిత్సపొందుతు వ్యక్తి మృతి

*మంథని రూరల్ - ప్రభాతవార్త*

మంథని మండలం పోతారం గ్రామానికి చెందిన బిరుదు తిరుపతి (40) అనే వ్యక్తి రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మోటర్ సైకిల్‌పైనుండి కిందపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. తిరుపతి మోటర్‌సైకిల్‌పై వెలుతుండగా అదుపుతప్పి కింద పడటంతో తీవ్రంగా గాయపడగా హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు.

## రాంపూర్‌లో తాళం వేసిన ఉన్న ఇంట్లో చోరీ

*హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన ఎలిగేటి రాజు ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనానికి పాల్పడినట్లు ఎస్ఐ రాజన్న తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ఎలిగేటి రాజు తన కుటుంబ సభ్యులతో కలిసి శనివారం సాయంత్రం ఇంటికి తాళం వేసి కొమురవెల్లి దైవ దర్శనానికి వెళ్ళాడు. తిరిగి సోమవారం ఉదయం ఇంటికి రాగా తన ఇంటి తాళం తీసి ఉందని, ఇంట్లో సామాగ్రి చిందరవందరగా పడేసి ఉన్నాయని, బీరువాలోని రూ. 60 వేల నగదు, రెండున్నర తులాల బంగారు అభరణాలను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్ళారని భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. దొంగతనం జరిగిన స్తలంలో క్లూస్ టీంని పిలిపించి క్లూస్‌ని సేకరించినట్లు తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని త్వరలోనే నిందితులను పట్టుకుంటామని తెలిపారు.

## పోలీసు స్టేషన్ ఎస్పీ అఖిల్‌మహాజన్

*వీర్నపల్లి, ప్రభాతవార్త:*

వీర్నపల్లి మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌ను సోమవారం ఎస్పీ అఖిల్‌మహాజన్ సందర్శించారు. ఠాణలో అందిస్తున్న 5ఎస్, వర్టికల్స్, కోర్టు విధులు, సిబ్బంది, బ్లూకోర్టు పనితీరుపై ఆరా తశారు. అనంతరం పోలీసు స్టేషన్‌లోని సేవలపై ఆరా తీశారు. పజ్రలకు మెరుగైన సేవలు అందిచడమే పోలీసుల లక్ష్యమనానరు. విధుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ పజ్రలకు సమర్ధమంతమైన సేవలు అందించాలని సూచించారు. రాత్రి వేళలో గస్తీ పెంచుతూ నేరాల నియంత్రణకు కృషి చేయాలనానరు. 100 నంబర్‌కు వచ్చిన ఫిర్యాదలపై తక్షణమే స్పందించాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ నమ్మకాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ మొగిలి, ఎస్సై నవత తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## వరద కాలువ ద్వారా చెరువులను నీటితో నింపాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్**

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



వరద కాలువ ద్వారా ఎస్సారెస్పీ ఆయకట్టేతర ప్రాంతాల చెరువులను వరద కాలువ ద్వారా సాగు నీరు నింపి రబీ పంటలకు సాగు నీరు కొరత లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం మాట్లాడుతూ ఆయకట్టేతర ప్రాంతాలైన నందగిరి, ఐత్‌పల్లి చెరువులను వరద కాలువ ద్వారా నీటిని నింపి పంటలు ఎండి పోకుండా కాపాడాలన్నారు. గత వారం రోజుల క్రితం మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వరద కాలువ ద్వారా చెరువులను నింపుతానని హామీ ఇచ్చారని ఇప్పటికి వారం రోజులైన చెరువులను నీటితో నింపలేదని మంత్రి స్పందించి త్వరగా చెరువులను వదర కాలువ ద్వారా నింపాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయ భాస్కర్, కిసాన్ సెల్ అధ్యక్షులు పటేల్ సత్యనారయణ రెడ్డి, నాయకులు సుంకరి రవి తదితరులు ఉన్నారు.

## లింగాపూర్ మున్నూరుకాపు గ్రామ శాఖ నూతన కార్యవర్గం

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



లింగాపూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా కాశెట్టి తిరుపతి, ఉపాధ్యక్షులుగా కాశెట్టి విరేశం, కోశాధికారిగా గాండ్ల శ్రీనివాస్‌లను ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్దురాలి మృతి

*హుజూరాబాద్ రూరల్, ప్రభాతవార్త :*



మండలంలోని రాంపూర్ గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన మూదం చంద్రకళ (60) అనే వృద్దురాలి మృతి చెందింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రాంపూర్ గ్రామానికి చెందిన మూదం చంద్రకళ తన బంధువుతో కలిసి ద్విచక్ర వాహనంపై హుజూ రాబాద్ వైపు వస్తుండగా జమ్మికుంట నుండి హుజూరాబాద్‌కు వస్తున్న లారీ (ఎపి24ఎక్స్ 2439) నెంబర్ గల వాహనం వెనుక నుండి ఢీ కొట్టడంతో మూదం చంద్రకళ రోడ్డుపై పడడంతో లారీ టైరు మృతురాలి తలపై నుండి వెళ్ళడం చంద్రకళ అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3వ గని గైర్హాజరు కార్మికులకు సోమవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. గని మెనేజర్ కార్యాలయంలో మొత్తం 24 మంది కార్మికులకు గాను 15 మంది ఈ కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. వారికున్న సమస్యలను తెలుసుకొని, డ్యూటీలకు తప్పనిసరిగా రావాలని, లేకపోతే ఉద్యోగం పోతుందని తెలిపారు. కార్యక్రమంలో మెనేజర్ డి.రమేష్‌బాబు, వెల్ఫేర్ ఆఫీసర్ జి.హనుమంత రావు, ఫిట్ సెక్రటరీ సుంకరి నారాయణ, ఆఫీస్ సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

# ముగ్గురు మృతికి కారణమైన న్యాయవాది దామోదర్‌రావును అరెస్టు చేయాలి

## రాష్ట్ర డిజిపి అంజన్‌కుమార్‌కు సిఎల్పీ నేత భట్టి విక్రమార్క,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వినతి

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

జగిత్యాల జిల్లా నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు గడ్డం జలపతిరెడ్డి బలవన్మరణానికి కారణమైన న్యాయవాది కె.దామోదర్‌రావుపై చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర డిజిపి అంజన్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రైతు బలవన్మరణంపై జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో తేది 2023 ఫిబ్రవరి 04 రోజున ఎఫ్ఐఆర్ 34/2023 కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటివరకు నిందితుడిని అరెస్టు చేయకుండా, విచారణ జాప్యం చేస్తున్న విషయమై డిజిపికి వారు ఫిర్యాదు



చేశారు. న్యాయవాదికి కె.దామోదర్‌రావు మానసిక హింస వల్లనే రైతు జలపతిరెడ్డి సూసైడ్ చేసుకున్నట్లు లేక రాయడంతో పాటు సెల్ఫ్ వీడియో తీసుకొని ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని డిజిపికి వివరించారు. రైతు జలపతిరెడ్డి ఆత్మహత్య చేసుకోవడానికి ముందు తనకున్న ఇద్దరు ఆడపిల్లలను వ్యవసాయ బావిలో పడవేసిన హృదయ విధారకరమని చెప్పారు. ఇంతటి సీరియస్ కేసులో అక్కడి పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సూసైడ్ నోట్, వీడియో క్లిప్పింగ్‌ను డిజిపికి వారు అందజేశారు. కాంగ్రెస్ శాసన సభపక్షం ఇచ్చిన ఫిర్యాదుపై డిజిపి సానుకూలంగా స్పందించారు. రైతు కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని డిజిపి అంజన్‌కుమార్ భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తెలిపారు.

## మహా శివరాత్రికి ప్రత్యేక బస్సులు

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణంలోని ఆర్టీసీ డిపో నుండి మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 17, 18, 19వ తేదీల్లో వేములవాడకు 20ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని కోరుట్ల డిపో మేనేజర్ లక్ష్మి ప్రసూన్న తెలిపారు. భక్తుల సౌకర్యార్థం 30మంది నేరుగా అక్కడికే బస్సును పంపిస్తామని, ఆటోలు, జీపులు, టాటా మేజిక్‌లు వంటి ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి ఇబ్బంది పడవద్దన్నారు. ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం సురక్షితమని, భక్తులంతా ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణం చేయాలని సూచించారు.

## ఘనంగా శ్రీరేణుక ఎల్లమ్మ ద్విశతాబ్ది ఉత్సవాలు

*కోరుట్ల రూరల్, ప్రభాతవార్త*



మండలంలోని అయిలాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీరేణుక ఎల్లమ్మ ద్విశతాబ్ది ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించుకోగా, ఆలయ పక్షాన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు, కాంగ్రెస్ నాయకులు కొంతం రాజం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గత రోడ్ల నిర్మాణాలను అధిక నిధులు కేటాయిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం

### జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వం గ్రామీణ అంతర్గత రోడ్ల నిర్మాణాల కోసం అధిక నిధులు కేటాయిస్తుందని జూలపల్లి ఎంపీపీ కూసుమట్ల రమాదేవి అన్నారు. సోమవారం మండలంలోని బాలరాజుపల్లి గ్రామంలో ఐదు లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో మిగిలిన ఉన్న రోడ్లను ప్రతిపాదనలను పూర్తి చేసి అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మిస్తుమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కంటూరి రాజయ్య, ఉపసర్పంచి తిరుపతి, వార్డు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## "రాజ్ కహానీ" చిత్రం పోస్టర్ ఆవిష్కరణ

*కోరుట్ల, ప్రభాతవార్త*



పట్టణానికి చెందిన రాజ్ కార్తీకేన్ స్వీయ దర్శకత్వంలో, నిర్మాతగా హీరోగా భార్గవి క్రియేషన్స్ ఆధ్వర్యంలో తెరకెక్కించిన "రాజ్ కహాని" ప్రచార పోస్టర్‌ను మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఈ పోటీ ప్రపంచంలో తమకు అభిరుచి ఉన్న రంగాల్లో కృషి చేస్తూ ముందుకు సాగాలన్నారు. మూవీ హీరో రాజ్ కార్తీకేన్ మాట్లాడుతూ చిత్ర పోస్టర్ రిలీజ్ చేసిన మంత్రి తలసాని శ్రీనివాస్‌కు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామన్నారు. పక్కా కమర్షియల్ చిత్రంగా ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఈ చిత్రాన్ని ఆదరించాలని కోరుతున్నామన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు అర్హులకు రాలేదంటూ ఆందోళన

*చొప్పదండి ప్రభాతవార్త:*



చొప్పదండి పట్టణంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ఎంపిక కోసం తయారు చేసిన జాబితాలో అర్హుల కంటే అనర్హులు ఎక్కువగా ఉన్నారని డ్రాలో ఎంపిక కాని లబ్దిదారులు అధికారులను నిలదీసి అనంతరం హైవేపై దర్నా చెపట్టారు. ఈ సందర్భంగా పలువురు బాదితులు మాట్లాడుతూ పట్టణానికి కేటాయించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లకు మొదట అర్హులు జాబితా తయారు చేశారన్నారు. పలువురు బాదితులు ఆరోపించారు. అనర్హులతో తయారు చేసిన జాబితాలోని పేర్లతో సోమవారం అధికారులు డ్రా చేయడం వల్ల అర్హులకంటే అనర్హులకే ఎక్కువ ఇండ్లు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లు రాని తమకు ఇండ్లు కేటాయించాలని అధికారులను మున్సిపల్ పాలక వర్గసభ్యుల వద్ద మొర పెట్టుకున్నారు. జాబితాలో పేరు ఉండి డ్రాలో పేర్లు రానివారందరూ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లకు అనర్హులేనని తర్వాత కేటాయించే ఇండ్లకు ఎలాంటి దరఖాస్తు లేకుండానే వీరికి ఇండ్లు కేటాయిస్తామని తహసీల్దార్ రజిత హామీ ఇచ్చారు. చొప్పదండి పట్టణంకు సంబందించి 76 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయింపు కోసం రెవెన్యూ అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. 76 ఇండ్లకు గాను గతంలో 29 మందిని ఎంపిక చేశారు. మిగిలిన 47 ఇండ్లకోసం ఇటీవల దరఖాస్తు చేసుకున్న వారిలో రిజర్వేషన్ల వారిగా ఎస్సీలు 27 మంది అర్హులకు గాను 8 మందిని, ఎస్టీలు నలుగురు ర్హులకు గాను ముగ్గురు, మైనార్టీలుతొమ్మిది మంది అర్హులకు గాను ఐదుగురిని, ఒసి, బిసిలలో 100 మంది అర్హులకు గాను 31 మందిని లాటరీ ద్వారా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, కౌన్సిలర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

*హుజూరాబాద్, ప్రభాతవార్త :*



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ తిరుమల విద్యార్థులకు సూచించారు. సోమవారం మండలంలోని వీఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని హెల్త్ డైరి యాప్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. వివాహానికి ముందు వివాహం అయిన తర్వాత స్త్రీలకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యల గురించి సూచనలు చేశారు. స్త్రీలలో దిన దినము రక్త హీనత పెరుగుతుందని దీని వల్ల భవిష్యత్తులో అనేక సమస్యలు తలెత్తుతాయని సూచించారు. ఆరోగ్యానికి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. చదువుకునే సమయంలో అమ్మాయిలు మధ్యాహ్న సమయంలో సరైన భోజనం చేయడం లేదని, తత్ఫలితంగా వివాహం అయి గర్భం దాల్చిన తర్వాత తల్లి, పిల్లలు బలహీనంగా ఉంటున్నారన్నారు. గర్భిణి స్త్రీల విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చాలా జాగ్రత్తలు తీసుకుటుందని తెలిపారు. అంగన్వాడీ కేంనరదాలలో గర్భిణీ స్త్రీలకు ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు శిరీష, సుజాత, మమత, కవిత, అధ్యాపకులు గాజుల శారద, కూన కోమల, శనిగరపు రజిత, భోగ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డికి అభినందనలు

*హుజూరాబాద్, ప్రభాతవార్త :*




ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని సోమవారం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో హుజూరాబాద్ కౌన్సిలర్లు, నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డిని హుజూరాబాద్ కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్‌రెడ్డి, మక్కపల్లి కుమార్, మంద రమేష్ (ఆర్‌కె), ముత్యం రాజు, నాయకులు గందె శ్రీనివాస్, కొయ్యడ కమలాకర్ తదితరులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. యువనాయకులు ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డికి ప్రభుత్వ విప్‌గా భాద్యతలు అప్పజేప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజల అశీర్వాదంతో రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించి, హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగల్లో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి – శాలిని దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుల కుటుంబానికి బియ్యం అందజేత

*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*

ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పంజాల మధునమ్మ కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ పంపించగా గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు వారి కుటుంబానికి అందించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు మూడెత్తుల మల్లేష్ యాదవ్, మూడెత్తుల కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# మండల సర్వసభ్య సమావేశంలో కొరవడిన జవాబుదారీతనం

## మొక్కుబడిగా సాగుతున్న సమావేశాలు
## సమస్యల పరిష్కారంపై కనిపించని శ్రద్ధ

వెల్గటూర్,(ప్రభాతవార్త :



ప్రజాసంక్షేమ పథకాల అమలు సాధించిన ప్రగతి చేపట్టవలసిన పనులు తదితర అంశాలపై మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశంలో జవాబుదారీతనం కొరవడుతున్నది. ప్రజాసమస్యల పరిష్కారంపై శ్రద్ధ చూపకుండా తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారు. మండల సర్వసభ్య సమావే శాలకు అన్ని శాఖల అధికారులు పూర్తి స్థాయిలో హాజరు కావాల్సి ఉండగా పలు శాఖల అధికారులు కిందిస్థాయి సిబ్బందిని సమావేశానికి పంపించి అయ్యిందని పిస్తున్నారు. వెల్గటూర్ మండలంలో సోమవారం ఎంపిపి కునమల్ల లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి అటవీశాఖ, మత్స్యశాఖ, ఉద్యానవన శాఖ, తదితర శాఖలు ప్రగతి నివేదికలు అందజేయలేదు. ఈ శాఖలు ప్రగతి నివేదికలు ఇవ్వకపోవడంతో వీరికి ఇన్ఫర్మేషన్ ఉందా లేదా అనే విమర్శలు పలు గ్రామాల ప్రజాప్రతినిధులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. గతంలో నిర్వహించిన పలు సమావేశాలలో ఎండపల్లి సర్పంచ్ జలేందర్‌రెడ్డి గ్రామంలోని ఎస్సీ కాలనీలో పైపులైన్, నల్ల కనెక్షన్ ఉన్న తాగునీటి సరఫరా సక్రమంగా లేదని, అలాగే ముత్తునూర్ గ్రామాల్లో పైపులైన్ లేక మిషన్ భగీరథ పైప్‌లైన్స్ సక్రమంగా లేక నీరు అందడం లేదని ఎంపిటిసి అనుమాల మంజుల సభ దృష్టికి తీసుకెళ్లగా పట్టించుకున్న దాఖలాలు లేవు. కొత్తపేట గ్రామ సర్పంచ్ కొమ్ము రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో గ్రామ సర్పంచ్‌లు దమ్మీలుగా మారిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మన ఊరు మన బడి కార్యక్రమం జిల్లాలోనే మొదటగా కొత్తపేట గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ప్రారంభించారని తెలిపారు. అప్పుచేసి పాఠశాల పునర్నిర్మాణ పనులు త్వరి తగతిన పూర్తి చేసిన ఇప్పటివరకు డబ్బులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లవలసిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కొందరు సర్వసభ్య సమావేశానికి దుమ్ముకొట్టడం విశేషం. ఇక ముందు జరిగే సమావేశానికైనా అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై సమస్యలపై చర్చించాలని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునమల్ల లక్ష్మి, ఎంపిడివో సంజీవరావు, తహశీల్దార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

## - బిజెపికి అవకాశం ఇస్తే అభివృద్ధి చూపిస్తాం

మంథని - (ప్రభాతవార్త



మంథని నియోజకవర్గంలో ఇంతవరకు కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి నోచుకోలేదని ఇక్కడ అన్నివిధాలుగా అభివృద్ధి చేయటానికి భారతీయ జనతాపార్టీకి ఒక సారి అవకాశం ఇవ్వాలని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునీల్‌రెడ్డి కోరారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా 7వ రోజు మంథని నియోజకవర్గంలోని పలిమెల మండలంలోని లెంకలగడ్డ, పంకెన, మెదేడు, సర్వాయిపేట, పలిమెల గ్రామాల్లో ఆయన పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాలనా వైఫల్యాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో బిజెపికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులు పూర్తిగా నష్టపోయారని ఈ ప్రాజెక్టుతో కేవలం కెసిఆర్ కుటుంబం మాత్రమే లాభపడిందన్నారు. ప్రాజెక్టు మూలంగా పంటపొలాల్లో ఇసుకమేటలు వేసి పంటలు పనికిరాకుండా పోయాయని ఇంతవరకు నష్టపరిహారం అందించలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే నా ప్రభుత్వం లేదు నేను ఏంచేయాలని అంటూ తప్పించుకుంటున్నాడని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యాత్రా ప్రముఖ్ వెన్నంపల్లి పాపన్న, బిజెపి నాయకులు కొయల్కార్ నిరంజన్, ఆకుల శ్రీధర్, బొమ్మ భాస్కర్‌రెడ్డి, మల్క మోహన్‌రావు, పోతరవేన క్రాంతికుమార్, చిలువేరి సతీష్, నాంపల్లి రమేశ్, కోరబోయిన మల్లికార్జున్‌తో పాటు బిజెపి, బిజెవైఎం నాయకులు పాల్గొన్నారు.

# భానుప్రసాద్‌రావు నియామకం పట్ల హర్షం

కాల్వశ్రీరాంపూర్,(ప్రభాతవార్త :



తెలంగాణ శాసనమండలి చీఫ్ విఫ్‌గా కరీంనగర్ ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావును నియమించడం పట్ల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి నూనేటి సంపత్‌యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎమ్మెల్సీగా భానుప్రసాద్ రావు మూడుసార్లు ఎమ్మెల్సీగా ఎన్నికై ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు ఎన్నో సేవలు అందించారన్నారు. భానుప్రసాద్ సేవలు గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ శాసనమండలి చీఫ్ వీఫ్‌గా నియమించిందన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ భానుప్రసాద్‌రావు ఆధ్వర్యంలో పెద్దపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాసర్ల తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, వైస్ ఎంపిపి జూకంటి శిరీష అనిల్, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ దేవయ్య, ఎంపిటీసీలు సుంకం నిర్మల మల్లారెడ్డి, కౌసల్య శంకర్, సువర్ణ చందు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహితుని కుటుంబానికి మిత్రుల చేయూత

## - మృతుని కుటుంబానికి రూ. లక్షా 85 వేల అందజేత

హుజూరాబాద్, (ప్రభాతవార్త :



తమతో కలిసి చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు, ప్రముఖ క్రికెట్ క్రీడాకారుడు బండారి లవన్ ఇటీవల మృతి చెందగా అతని కుటుంబానికి చేయూతనందించి అండగా నిలిచారు. హుజూరాబాద్ పట్టణంలోని కింది వాడకు చెందిన క్రికెట్ క్రీడాకారుడు బండారి లవన్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందాడు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. తనతో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు కలిసి తమవంతు సహాయంగా 85 వేల రూపాయలను సేకరించి సోమవారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే క్రికెట్ క్రీడాకారులు తమ వంతు సహాయంగా లక్ష రూపాయలను సేకరించి ఆ డబ్బును మృతి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ళపల్లి కిరణ్, నిమ్మటూరి సాయికృష్ణ, తాటిపాముల శంకర్, వీరేందర్, సుధాకర్, క్రికెట్ క్రీడాకారులు సత్యనారాయణ, నవీన్‌కుమార్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రామంచ, లంబాడిపల్లి గ్రామాల్లో కంటి వెలుగు ప్రారంభం

## చిగురుమామిడి, చిన్న ముల్కనూర్, సీతారాంపూర్, పీచుపల్లిలో పూర్తి
## మెడికల్ ఆఫీసర్ డా: ధర్మ నాయక్

చిగురుమామిడి, (ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని రామంచ, లంబాడిపల్లి గ్రామాల్లో మంగళవారం రోజున కంటి వెలుగు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ డా: ధర్మ నాయక్ తెలిపారు. వీరు మాట్లాడుతూ ఇప్పటి వరకు చిగురుమామిడి, చిన్న ముల్కనూర్, సీతారాంపూర్, పీచుపల్లి గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమం పూర్తి అయిందన్నారు. నాలుగు గ్రామాలను కలుపుకొని చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 3943 మందికి స్క్రీనింగ్ పరీక్షలు చేయగా, 950 మందికి రీడింగ్ అద్దాలను, 699 మందికి ప్రిస్క్రిప్షన్ అద్దాల కోసం ఆర్డర్ పెట్టినట్లు మెడికల్ ఆఫీసర్ ధర్మ నాయక్ తెలిపారు. రామంచ, లంబాడిపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# ప్రెస్ క్లబ్ సభ్యులకు ఘన సన్మానం

కాల్వశ్రీరాంపూర్,(ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ నూతనంగా ఎన్నికైన క్లబ్ సభ్యులను మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పెద్దమ్మ దేవాలయంలో ఘనంగా సన్మానించారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాసి ప్రజలకు చేరవేసి రావే వారధులు పత్రిక విలేకరులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రావి సదానందం, సర్పంచి ఒరుగంటి కొమురయ్యగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి మునీర్, మాజీ ఎంపిటిసి బంగారి లావణ్య రమేష్, మాజీ సర్పంచులు మాదాసి సతీష్, గాజనవేణ సదయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రానవేనా శ్రీనివాస్, మండల పార్టీ నాయకులు సొన్నాయిటెంకం శివరామకృష్ణ, కట్కూరి రాజిరెడ్డి, రానవేణ క్రాంతి, ఎనగంటి నవీన్, తాండ్ర గోవర్ధన్, జిల్లెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టుకు సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలు పూర్తి చేయాలి

## మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ సిఎం కెసిఆర్‌కు లేఖ

జగిత్యాల బ్యూరో,(ప్రభాతవార్త :

కొండగట్టుకు వస్తున్న సిఎం కెసిఆర్ గతంలో కొండగట్టుకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లేఖ రాసారు. కొండగట్టు ఆంజనేయ స్వామి వారిని దర్శించుకోవడానికి కింది నుండి పైవరకు మంచి మెట్లదారి ఉండేదని, ఆ మెట్ల దారికి సంబంధించి నేను పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు సొంతంగా డబ్బులు ఖర్చుచేసి ఆ మార్గాన్ని మెరుగుపరిచే ప్రయత్నం చేశామని అన్నారు. ఆ మెట్ల దారిని పునరుద్ధరించే ప్రయత్నం చేయాలని సిఎం కెసిఆర్‌ను మాజీ ఎంపి కోరారు. రాష్ట్రమంతటా మిషన్ భగీరథ నీళ్ల ఇస్తున్నామని ప్రచారం చేసుకుంటున్నప్పటికీ కొండగట్టులో తాగడానికి మంచినీరు లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నేను ఎంపిగా ఉన్న సమయంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైయర్ ప్లాంట్ మాత్రమే ప్రస్తుతం భక్తులకు దాహార్తిని తీర్చుతుందని, దీని గురించి ఎవరైనా అడిగితే చెబుతారని, కావున నీటి కొరత ఇబ్బందులు లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని సిఎంను లేఖలో కోరారు. అలాగే కొండగట్టు, వేములవాడ, ధర్మపురి పుణ్యక్షేత్రాలను దర్శించుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా భక్తులు వస్తారని, వారికి ఇబ్బందులు కలుగకుండా ప్రయాణ సౌకర్యార్థం నాలుగు రోడ్ల రహదారిని నిర్మించాలని, భక్తులు నిద్రించడానికి ప్రత్యేక గదులు, ధర్మశాలలు నిర్మాణం చేపట్టాలని మాజీ ఎంపి అన్నారు. వేములవాడకు కూడా రూ.100 కోట్లు ఇస్తానని గతంలో హామీ ఇచ్చారని, కొండగట్టు తరహాలోనే వేములవాడ ఆలయానికి కూడా ప్రత్యేక చొరవ చూపించి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ కోరారు.

మెటుపల్లి వార్త

# తెలంగాణ ప్రభుత్వంలోనే పల్లెలకు మహర్దశ

**అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి**
**పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**
**అధికారులు ప్రతిరోజు పనులు పరిశీలించాలి**
**నాణ్యత లోపాలతో నిర్మాణాలు చేపడితే సంబంధిత వ్యక్తులపై చర్యలు**
**అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలి**
**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

తెలంగాణ ప్రభుత్వ హాయంలోనే గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నాయని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలో రూ.10 లక్షలతో సిసి రోడ్డ నిర్మాణానికి భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్.అనంతరం ఎమ్మెల్యే,జెడ్పి చైర్‌పర్సన్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలోనే గ్రామాలలో రోడ్లు,డ్రైనేజిలతో పాటు గ్రామాల చివర చెరువులలో పూడుకతీత పనులు చేపట్టి నీరు నిల్వ ఉంచడంతో ఇప్పటికి



గ్రామాలలో సాగు తాగునీరుకు డోకా లేకుండా ఉన్నాయన్నారు. సమన్వయంతో పని చేసుకుంటూ సంక్షేమ పథకాలను విజయవంతం చేయాలన్నారు. గ్రామాలలో చేపడుతున్న రోడ్లు వంతెనలు మురికి కాలువలు తదితర వాటిలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులు ప్రతిరోజు పర్యవేక్షించాలని,అభివృద్ధి పనులలో గుత్తే దారులు నాణ్యత లోపాలతో చేస్తే అధికారులు వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో నేనే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర ప్రవీణ్‌గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, నాయకులు శేఖర్,రామ్ కిషన్, సంజీవ్, మహేష్, రామస్వామి, గంగారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ ఓబిసి ప్రధానకార్యదర్శిగా గుండా రాజు

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



మంథని మండల కాం గ్రెస్ ఓబిసి ప్రధానకార్యదర్శిగా మంథని మున్సిపాలిటిలోని బోయినిపేటకు చెందన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుండా రాజు ముదిరాజ్‌ను నియమించగా ఆయనకు సోమవారం ఏఐసిసి కార్యదర్శి శ్రీధర్‌బాబు నియామాక పత్రాన్ని అందించారు. ఓబిసి నియోజక వర్గం ఇంఛార్జీ గోటికార్ కిషన్ నియామాకపత్రాన్ని ఇవ్వగా ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు అందించారు. ఈ సందర్బంగా రాజు మాట్లాడుతూ తన నియామా కానికి సహకరించిన ఎమ్మెల్యే శ్రీదర్‌బాబుకు, శ్రీనుబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గోపరపల్లిలో కంటి వెలుగును ప్రారంభించిన ఎంపిపి రేణుకా దేవి

*ఓదెల, ప్రభాత వార్త:*



గోపరపల్లి గ్రామంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి కునారపు రేణుక దేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం ముందు చూపుతో సిఎం కేసీఆర్ రాష్ట్రంలో కంటి చూపుతో బాధపడుతున్న వారి కుటుంబంలో సమస్యలు ఉండకుండా వెలుగును నింపాలని ముందు చూపుతో గ్రామ గ్రామాన కంటి వెలుగు క్యాంపులకు శ్రీకారం చుట్టారని అందులో భాగంగానే గోపరపల్లి గ్రామంలో కంటి వెలుగు క్యాంపులకు శ్రీకారం చుట్టారని అందులో భాగంగానే గోపరల్లి గ్రామంలో ఫిబ్రవరి 13 నుండి ఫిబ్రవరి 17 వరకు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి. సత్తయ్య, ఎంపివో వాజీద్, గ్రామ సర్పంచ్ కర్క మల్లారెడ్డి, ఎంపిటిసి గోపు లావణ్య, నారాయణ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సందేనేష్ కుమార్, కంటి వెలుగు క్యాంపు ఇంచార్జీ డాక్టర్ సృజన, సిబ్బంది, వార్డు సభ్యులు, ఏఎన్ఎం పద్మ, శ్రీమతి, వర్కర్లు, ఆశ వర్కర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కు వెంకటేశ్వర స్వామి ప్రసాదం అందజేత

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల అర్బన్ మండల అంబారిపేట్ గ్రామ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను కలిసి అందజేసిన ఆలయ చైర్మన్ బక్కన్న,ఎంపిటిసి మల్లారెడ్డి,నాయకులు గంగాధర్.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంబాల రామ్ కుమార్,నాయకులు పవన్,డిష్ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జగిత్యాల విద్యార్థుల ప్రతిభ

**15 బంగారు,13 రజత,21 కాంస్య పథకాలు కైవసం**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



కరీంనగర్‌లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం రోజున ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో వివిధ జిల్లాలకు చెందిన 500 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీకి చెందిన 56 మంది క్రీడాకారులు పాల్గొని 49 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే-డో అసోసియేషన్ అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు.ఈ మేరకు వివిధ బెల్ట్‌ల స్థాయిలో కటా,కుమితే (ఫైట్)సబ్-జూనియర్,జూనియర్,క్యాడేట్,సీనియర్స్ విభాగాల్లో పాల్గొన్న పోటీలు నిర్వహించగా జగిత్యాల క్రీడాకారులు 15 బంగారు పథకాలు,13 రజత పథకాలు,21 కాంస్య పథకాలు సాధించినట్లు వివరించారు.పథకాలు సాధించిన క్రీడాకారులను ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ తెలంగాణ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ కె.వసంత్‌కుమార్,సీనియర్ కరాటే మాస్టర్ ఎం.లింగయ్య,అనంతుల కాంతారావు,టి.నరేష్,రాపర్తి రాము,ఆముద సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యయోగ సాధన శిబిరంలో వేడుకలు

*ధర్మపురి,ప్రభాతవార్త :*



ధర్మపురి మండల కేంద్రంలో నిత్యయోగ సాధన శిబిరం నేటితో ఏడాది పూర్తి కావడంతో యోగ సాధకులు సోమవారం వేడుకలు జరుపుకున్నారు. ధర్మపురిలోని రంగ శంకర్ ఇంటిపైన నిత్యయోగ సాధన శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.యోగా ట్రైనర్ పెద్ది శివకుమార్ ఆధ్వర్యంలో కొంత మంది కలిసి ప్రతిరోజూ యోగా సాధన చేస్తున్నారు.నిత్యయోగా సాధన నేటితో 365 రోజులు పూర్తి కావడంతో శిక్షణ కార్యక్రమం అనంతరం పెద్ది శివ కుమార్,రంగ శంకర్‌లను యోగా సాదకులతో పాటు లయన్స్ క్లబ్ నిర్వాహకులు సన్మానించారు.పలువురు మాట్లాడుతూ యోగా సాధన ద్వారా ఆరోగ్యం లభిస్తుందని,వ్యాధులు సోకిన తర్వాత వైద్యం చేయించుకునే బదులు వ్యాధులు సోకకుండా ప్రతిరోజు యోగా సాధన చేయడం మేలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నిర్వహులు ఇందారపు రాంకిషన్,పైడి మారుతి,సంగనబట్ల దినేష్,ఇందారపు రాంకిషన్,జక్కు దేవేంధర్,సర్దార్‌రావ్,రంగ హరినాథ్,కొండ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

*జగిత్యాల,ప్రభాతవార్త :*

ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13న దేశవ్యాప్తంగా సరోజిని నాయుడు



జన్మదినాన్ని జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని సాంబ సుగుణం భవన్‌లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు,సరోజిని నాయుడు 142వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన సీనియర్ సిటిజన్స్ మహిళలను ఘనంగా సన్మానించి,విశిష్ట మహిళల పురస్కారాలు అందించారు.ఈ సందర్బంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ భారత కోకిల అనే నామకరణం పొందిన సరోజిని నాయుడు దేశభక్తి,విషాదం వంటి అనేక విషయాలపై అనేక కవితలను రూపొందించిన మహనీయురాలు అని కీర్తించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,పెన్షనర్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు పిసి హన్మంతరెడ్డి,ఎండి యాకూబ్,సీనియర్ సిటిజన్స్ కోశాధికారి వెల్మల ప్రకాష్,సంయుక్త కార్యదర్శులు కరుణ,పద్మావతి,దిందిగాల విఠల్, గంగమ్మ, కమల, గంగారాం, విద్యాసాగర్, నారాయణ, నర్సయ్య,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్‌లో ఆడదూడలకు ఉచితంగా బ్రూస్లిసెస్ వ్యాక్సిన్

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండలం లక్ష్మిపూర్ గ్రామంలో పశువైద్య,పశు సంవర్ధకశాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి ప్రభుత్వ ఉచిత బ్రూస్లిసిస్ వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా శనివారం 4 నెలల నుండి 8 నెలల వరకు ఆడ దూడలకు బ్రూస్లిసిస్ రోగం ఈసుడు రోగం రాకుండా గర్భకోశ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలో భాగంగా 29 ఆడదూడలకు బ్రూస్లిసెస్ వ్యాది నిరోధక టీకాలు ఉచితంగా వేశారు.ఇట్టి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చెరుకు జాన్,వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ ఆఫీస్ సబార్డినేట్ రాజు సంజయ్,రైతు సంఘం అధ్యక్షుడు కొట్టాల మోహన్‌రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన మున్నూరు కాపు కులస్థులు

మంథని - ప్రభాతవార్త



మున్నూరు కాపు కులస్థుల గురించి కాపు భవనాల గురించి రాష్ట్ర అసెంబ్లీలో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చిన మంథని ఎమ్మెల్యే శ్రీదర్‌బాబును సోమవారం మంథనిలో మున్నూరు కాపు కులస్థులు సన్మానించారు. ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాపుకులసు ్థలు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికశాతం ఉన్న మున్నూరు కాపు కులస్తులకు ఆత్మగౌరవ భవనం నిర్మాణం కోసం హైదరాబాద్‌లో స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలని అదేవిధంగా జిల్లాల్లో విద్యార్థులకు హస్టల్ సదుపాయాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మున్నూరు కాపుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకరాటం ఎంతో సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా వారు శాలువకప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు కులస్థులు ఇనుముల సతీష్, ఐలి ప్రసాద్, నారాయణ, నిఖిల్, కుడుదుల వెంకన్న, లైశెటి ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

**బార్‌అసోషియేషన్ పక్షాన కృతజ్ఞతలు**

రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై న్యాయవాదుల సంక్షేమం, కొత్త కోర్టుల ఏర్పాటు అదే విదంగా 41సిఆర్‌పిసి, 80అడిషనల్ కోర్టుల మంజూరు కోసం అసెంబ్లీలో మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుక వచ్చి నందుకు సోమవారం మంథనిలో బార్ అసోషియేషన్ ఆద్వర ్యంలో ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు శాలువకప్పి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు హరిబాబు, ఉపా ధ్యక్షుడు రఘోత్తంరెడ్డి, రాష్ట్రకాంగ్రెస్ లీగల్‌సెల్ వైస్‌చైర్మన్ చందుపట్ల రమణకుమార్‌రెడ్డి, సయేం దర్‌రెడ్డి, కటుకం శ్రీనివాస్, ఆంజనేయులు, విజయ్ కుమార్, ఆర్ల నాగరాజు, కన్నూరి శ్రీహరి, మంథని శ్రీనివాస్, శశిభూషణ్‌కాచే తదితరులు పాల్గొన్నారు.

## స్పందన మోడల్ స్కూల్‌లో సర్వోదయ దినోత్సవ కార్యక్రమం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.




మహాత్మ గాంధీ 75వ వర్ధంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహాత్ముల సంస్మరణ, సర్వోదయ దినోత్సవాన్ని యైటింక్లయిన్‌కాలనీలోని స్పందన మోడల్ స్కూల్‌లో సోమవారం నిర్వహించారు. నేషనల్ యూత్ ప్రాజెక్ట్ రాష్ట్ర అధ్యక్షులు యాదవ రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మహాత్ముని చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మహాత్మునితోపాటు స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ నివాళి అర్పించారు. మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, దేశం కలకాలం వర్ధిల్లాలని, మహనీయుల ఆశయాలను కొనసాగించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులతో ర్యాలీలు, సమావేశాలు, వ్యాసరచన పోటీలను 8 జిల్లాల్లో సర్వోదయ దినోత్సవాన్ని విజయవంతం నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రవీందర్ రావు, కరస్పాండెంట్ పాశం ఓదెలు యాదవ్, ఉపాధ్యాయులు సుహాసినీ, ఫర్జానా, సురజా, అమల, పద్మ, వనిత తదితరులున్నారు.

## శాసన మండలి చీఫ్ విఫ్‌ను కలిసిన జూలపల్లి జెడ్పీటిసి బొద్దుల

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విఫ్‌గా రెండోసారి నియమితులైన కరీంనగర్ ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావును సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్ కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం లోకపేట గ్రామానికి చెందిన తానుపర్తి భాను ప్రసాద్‌రావును రెండోసారి ప్రభుత్వ విఫ్‌గా నియమించిన ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, కేడిసిసి మాజీ డైరెక్టర్ కొక్కిరాల మహేశ్వరరావు, ఎలిగేడు కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఖలీల్, ప్రభుత్వ విఫ్ భానుప్రసాద్‌రావును కలిసి పుష్పగుచ్ఛమిచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

## 130 మందికి కంటి పరీక్షలు

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం నారాయణపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో సోమవారం 130 మందికి కంటి పరీక్షలు చేసి పదిమందికి రీడింగ్ అద్దాలను అందజేసినట్లు ఎలిగేడు వైద్యాధికారి నిస్సిక్రిస్టినా తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంపు వైద్యురాలు డాక్టర్ స్వప్న, అఖిలతో పాటు ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## ఈ నెల 15న ఎంపిక శిబిరం నిర్వహణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



ఎన్టీపీసీ రాగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల్లోని దివ్యాంగులకు ఉపకరణాలు అందించేందుకు ఈ నెల 15న అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆర్టిఫీ షియల్ లింబ్స్ మ్యాను ఫ్యాక్చరింగ్ కార్పొరషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ వారిచే దివ్యాంగులకు కాలిపర్స్, కృతిమ అవయవాలు, కృతేస్, వినికిడి యంత్రాలు, స్మార్ట్ ఫోన్‌లు ఇచ్చేందుకు ఎంపిక శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి రౌఫ్‌ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. 40శాతం పైన వైకల్యం ఉన్న వారు నెలకు 22వేల 500 లోపు ఆదాయం ఉన్న వారు బిపిఎల్ రేషన్ కార్డు, ఆధార్ కార్డులతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలను తీసుకొని ఎంపిక శిబిరాలకు హారు కావాలని తెలిపారు.

## క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలి

**- దూళికట్ట సర్పంచి గొల్లె కావేరి భూమేష్**

ఎలిగేడు,ప్రభాతవార్త :



గ్రామీణ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని క్రీడల్లో రాణించాలని దూళికట్ట ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గొల్లె కావేరి భూమేష్‌లు అన్నారు. ఎలిగేడు, జూలపల్లి గ్రామీణ స్థాయి క్రీడోత్సవాల ముగింపులో మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు పొందాలని సూచించారు. చదువు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకొని తమకు ఉన్న ప్రతిభను వెలికి తీయాలని కోరారు. దూళికట్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపడతామన్నారు. సోమవారం నిర్వహించిన పోటీల్లో ముప్పిరితోట ప్రథమ విజేతగా గెలవగా రెండో విజేతగా దూళికట్ట టీం విజయం సాధించారు. కేసీఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్ మొదటి విజేత టీంకు 15000, ద్వితీయ విజేత టీంకు 7500 అందజేశారు. దూళికట్ట ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు మొమెంటలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముప్పిరితోట సర్పంచి పెద్దల ఐలయ్యయాదవ్, ఉపసర్పంచి మధుసూధన్‌రావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నర్నేని సుధాకర్‌రావు, కేసీఆర్ సేవాదళం జిల్లా ప్రధాన కార్యదర్శి చాతల కాంతయ్య, జిల్లా యూత్ నాయకుడు బొద్దుల సాయినాథ్, కేసీఆర్ సేవాదళం జూలపల్లి యూత్ మండల్ ప్రెసిడెంట్ జెట్టి సతీష్‌లతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.




## సెస్ చైర్మన్ చిక్కాలకు ఘనంగా సన్మానం

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :



కొత్తగా ఎన్నికైన సెస్ చైర్మన్ చిక్కాల రామరావును టెక్స్‌టైల్ పార్క్ యజమానులు ఘనంగా సన్మానించారు. సోమవారం టెక్స్‌టైల్ పార్క్‌లో సెస్ చైర్మన్ రామరావును టెక్స్‌టైల్స్ పార్క్ అసోసియేషన్ అద్యక్షులు అన్నల్‌దాస్ అనిల్ కుమార్ ఆద్వర్యంలో పాలకవర్గం, యజమానులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సెస్ చైర్మన్ మాట్లాడుతూ పార్క్ అభివృద్దికి అన్ని రకాల సహయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్క్ అడ్మినిస్ట్రేటర్ డిడి అశోక్ రావు, డిడి ముజాహిద్, పార్క్ అద్యక్షులు అన్నల్‌దాస్ అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి అంకారపు కిరణ్, కోశాదికారి యెల్లె లక్ష్మినారాయణ, ఏముల శ్రీనివాస్, సహయ కార్యదర్శి బొద్దుల వేణు ప్రసాద్, ఆడెపు సూర్య, మొండయ్య, పార్క్ యజమానులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణలో పోలీసుల పాత్ర కీలకం పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎటువంటి క్లిష్టమైన నేరాలు అయినా నూతన టెక్నాలజీని ఉపయో గించి కేసులను చేధించ డంలో పోలీసులు ముందుండాలని పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ అన్నారు. సోమవారం జూలపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. మహిళలపై ఆగత్యాలు చేసే వారు ఇంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. పోలీసులంటే ప్రజల్లో గౌరవం పెరిగేలా ప్రతి ఒక్కరూ ప్రవర్తించాలన్నారు. వీరి వెంట పెద్దపల్లి ఏసిపి ఎడ్ల మహేష్, సుల్తానాబాద్ సిఐ ఇంద్రసేనారెడ్డి, జూలపల్లి ఎస్ఐ కే.వెంకటకృష్ణ లతో పాటు సిబ్బంది ఉన్నారు.

## మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన కొమ్మాకుల రాకేష్ 26 నిత్యం మద్యం తాగేవాడు. మృతుడి తండ్రి లక్ష్మయ్య గతంలో అనారోగ్యంతో మృతి చెందగా తల్లి రాజేశ్వరి కుటుంబానికి కూలీ చేసి పోషిస్తుంది. కొమ్మాకుల రాకేష్ నిత్యం మద్యం తాగి కుటుంబీకులను కూడా వేధించేవాడు. మద్యం మానుమని ఎన్నిసార్లు చెప్పినా మద్యం తాగి వచ్చి గొడవ చేసేవాడు. సోమవారం సాయంత్రం మృతుని తల్లి రాజేశ్వరి ఇంటికి వచ్చేవరకు ఇంటి తలుపు లోపల తలుపు గడియ పెట్టి ఉంది. దీంతో చుట్టపక్కల వారు వచ్చి తలుపు గడియ పగలగొట్టి చూడగా రాకేష్ ఇంటి దూలానికి చీరతో ఉరి వేసుకొని మృతిచెంది ఉన్నాడు. నిత్యం మద్యం తాగుతూ మద్యానికి బానిసై ఉరి వేసుకున్నట్లు మృతుడి తల్లి రాజేశ్వరి ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాజవర్ధన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఇంటర్నేషనల్ కరాటే టోర్నమెంట్‌లో పలు పథకాలు సాధించిన క్రీడాకారులు

జమ్మికుంట, ప్రభాత వార్త:

హైదరాబాద్‌లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెకండ్ ఇంటర్నేషనల్ ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ 2023 నిర్వహించారు. ఇందులో జమ్మికుంట డ్రాగన్ స్కూల్ ఆఫ్ కరాటే క్రీడాకారులు చీఫ్ ఇన్స్పెక్టర్ సుంకరి యాదయ్య ఆధ్వర్యంలో పోటీల్లో పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగిన ఈ టోర్నిలో శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌తో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన 1000 మంది కరాటే



క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలలో జమ్మికుంటకు చెందిన దాట్ల ఆదిత్య, చందుపట్ల అభిరామ్ కటాస్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. దేమే అనిల్ రాం గుప్తా కటాస్, స్పారింగ్‌లో సిల్వర్ మెడల్ సాదించాడు. కటాస్ విభాగంలో ఎండి. అహద్ సిల్వర్ మెడల్ పల్ల విక్రాంత్, సంపంగి వైష్ణవి, అరె వర్షిత్‌లు కాంస్య పతకాలు సాధించారు. అంతర్జాతీయ కరాటే మాస్టర్లు వీరికి బహుమతులు ప్రదానం చేశారు. జమ్మికుంట కరాటే క్రీడాకారులు ప్రతిభ చూపి పతకాలు సాధించడం పట్ల జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి తో పాటు పలువురు నాయకులు, క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## పిఎంకె ఫౌండేషన్ గ్రామ దేవతల ప్రతిష్టాపనకు రూ. 6 లక్షల 50వేల విరాళం

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామంలో గ్రామ దేవతలు భూ లక్ష్మి – మహాలక్ష్మి, బొడ్రాయి ప్రతిష్టాపన కోసం కీర్తిశేషులు పల్లె మొగులయ్య కనకమ్మ గౌడ్‌ల జ్ఞాపకార్థం వారి కుమారుడు పిఎంకే ఫౌండేషన్ అధినేత పల్లె ప్రభాకర్ గౌడ్ సుజాత గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో అమ్మవార్లకు గద్దె నిర్మాణం, పాలిష్ బండ, రేయిలింగ్, స్టీల్ పైపులు, అమ్మవారి విగ్రహాలు, చలువ పందిళ్ళు, యాగశాల లైటింగ్, మైక్ సెట్టింగ్ వీటికి అయ్యే ఖర్చు మొత్తాన్ని రూ. 6 లక్షల 50 వేల నగదును విరాళంగా గ్రామ భూలక్ష్మి – మహాలక్ష్మి ఉత్సవ కమిటికి అందజేశారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న పిఎంకె ఫౌండేషన్ అధినేత పల్లె ప్రభాకర్, సుజాత గౌడ్ దంపతులకు కోరపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. పిఎంకే ఫౌండేషన్ దృష్టికి తీసుకుపోయిన పల్లె రవి తిరుమల గౌడ్ లకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## సింగరేణిలో ప్రతీ రోజూ 2.3లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా జరగాలి

### - వీడియో కాన్ఫరెన్స్‌లో జిఎంలకు ఆదేశాలు జారీ చేసిన డైరెక్టర్లు

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా మిగిలి ఉన్న 47 రోజుల్లో ప్రతీ నిమిషం అత్యంత కీలకమని, సింగరేణిలో ప్రతీ రోజూ 2.3లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే స్థాయిలో రవాణా జరగాలని సంస్థ డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ పర్సన్ ఎన్.బలరాం, డైరెక్టర్ ఈఅండ్ఎం డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎన్‌వికె.శ్రీనివాస్, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ జి.వెంకటేశ్వర్ రెడ్డి అన్ని ఏరియాల జిఎంలకు ఆదేశాలు జారీ చేశారు. సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ ఆదేశాల మేరకు డైరెక్టర్లు కొత్తగూడెం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రోజుకు 2.30లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయడానికి అన్ని అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అంతేగాకుండా ఏరియాల వారీగా ప్రతీ జిఎం ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ అధికారులు, ఏజంట్లు, మెనేజర్లతో సమీక్షలు నిర్వహించుకొని రోజుకు 17లక్షల క్యూబిక్ మీటర్ల ఓబి తీసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓబి తొలగింపు లక్ష్యాలు చేరుకోవడం ద్వారా గనుల్లో బొగ్గు వెలికి తీతకు అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. సమావేశంలో పాల్గొన్న ఇడి కోల్ మూవ్‌మెంట్ జె.అల్విన్, జిఎం కో ఆర్డినేషన్స్ ఎం.సురేష్ కూడా మాట్లాడారు. వీడియో కాన్ఫరెన్స్‌లో భూపాలపల్లి నుంచి మైనింగ్ అడ్వైజర్ డిఎన్.ప్రసాద్, జిఎం సిపిపి సిహెచ్.నర్సింహా రావు, కార్పొరేట్ జిఎంలు,జిఎంలు పాల్గొనగా, ఆర్జీ 1 వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిఎం కల్వల నారాయణ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి నూతన ఆలయానికి శ్రీచక్రం, శంఖ చక్రాలను ప్రదానం చేసిన కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్

జమ్మికుంట, ప్రభాత వార్త:



ఆబాది జమ్మికుంటలోని శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి ఆలయానికి స్థానిక కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ శ్రీ చక్రం, శంఖ చక్రంతో పాటు సెటార్లను రోహితులైన డింగరి ప్రవీణ్ ఆచార్యులు, కమిటి సభ్యుల సమక్షంలో అందించారు. ఆలయ అర్చకులు ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు కౌన్సిలర్ దయ్యాల శ్రీనివాస్ కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. వారి కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరారు.

## అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆర్ట్ పెయింటింగ్‌ను బహుకరించిన ప్రముఖ చిత్రకారుడు అంబాల ప్రభాకర్ (ప్రభు)

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ



చిత్రకారుడు అంబాల ప్రభాకర్ (ప్రభు) కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ ను కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి తను గీసిన ఫోటో ఆర్ట్ పెయింటింగ్ ను బహుకరించారు. తన ఫోటో ఆర్ట్ పెయింటింగ్ ను చూసి సంతోషం వ్యక్తం చేసి ప్రముఖ చిత్రకారుడు అంబాల ప్రభాకర్ ( ప్రభు ) ను అభినందించారు.

## బీహార్ ప్రభుత్వం మాదిరిగా రాష్ట్రంలో బీసీలకు కుల గణనను చేపట్టాలి

### బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు దిలీప్‌కుమార్

మానకొండూర్, ప్రభాతవార్త :

బీహార్ ప్రభుత్వం మాదిరిగా తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణనను ప్రభుత్వం చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు వీర్ల దిలీప్‌కుమార్‌ముదిరాజ్ అన్నారు. సోమవారం మానకొండూర్ మండల తహసీల్దార్ లక్ష్మారెడ్డికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దిలీప్‌కుమార్‌ముదిరాజ్ మాట్లాడుతూ 2023–24రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల సంక్షేమం కోసం నిధులు కేటాయించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జనాభా ప్రకారం బీసీ రిజర్వేషన్ 29శాతం నుండి 50శాతం వరకు పెంచాలని డిమాండ్ చేశారు. బీసీలకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ, పలు డిమాండ్లను వెంటనే పార్లమెంట్ శాసనసభలో తీర్మానం చేయాలన్నారు. ప్రభుత్వం స్పందించి బీసీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గుండా ప్రశాంత్, బీసీ సంక్షేమ సంఘం యువజన అధ్యక్షుడు భూమరాజు శ్రీనివాస్, యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి పోలవేణి సంపత్, బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వైకుంఠధామం,పల్లెప్రకృతిలో నూతన మోటర్ల బిగింపులు

రామగిరి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త



మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని వైకుంఠధామం,పల్లెప్రకృతి వనంల్లో ఉన్న బోరింగ్‌లకి నూతనంగా మోటర్లను సోమవారం బిగించారు. వివరాల్లోకి వెళ్ళితే రత్నాపూర్ గ్రామంలోని వైకుంఠధామం, మెగా పల్లె ప్రకృతి వనంలో గతంలో బోరింగులకి ఉన్న మోటర్లనుదొంగలు ఎత్తుకెళ్లారు. ఈక్రమంలో సర్పంచ్ పల్లెప్రతిమ గ్రామా పంచాయితీ తీర్మాణంలో నూతనంగా రెండు మోటర్లను కొనుగోలు చేశారు. ఈక్రమంలో వాటిని ఆయా బోర్లకి బిగించారు. ఈసందర్భంగా గ్రామస్తులు సర్పంచ్‌కి, గ్రామ పంచాయితీ కార్యవర్గంకు కృతజ్ఞలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామా కార్యదర్శి పెండ్లి రమ్య, తదితర బిఆర్ఎస్ నాయకులు కుమార్, సంజీవ్, వెంకటేష్ తదితరులున్నారు.

## కాంగ్రేస్ పార్టీ ఓబిసిసెల్ మండల అధ్యక్షుని నియామకం

రామగిరి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త

రామగిరి మండల కాంగ్రేస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షునిగా సదానందంను జిల్లా కాంగ్రేస్ పార్టీ ఓబిసి సెల్ అధ్యక్షులు గోటికార్ కిషన్‌జీ ఆదివారం నియమించారు. వివరాల్లోకి వెళ్ళితే ఏఐసీసీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాలు, మంథని బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యదవ్ సూచనలతో రామగిరి మండలంకు ఆదివారం నుంచి నూతనంగా ఓబిసి సెల్ అధ్యక్షునిగా సదానందంను కొనసాగిస్తూ కాంగ్రేస్ పార్టీ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు ఉతర్వులను జారీ చేశారు. ఈక్రమంలో మండల ఓబిసి సెల్ అధ్యక్షునిగా సదానందం నియామకం ఉతర్వులను ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుతో కలిసి ఓబిసి సెల్ అధ్యక్షులు గోటికార్ కిషన్‌జీ నూతన అధ్యక్షులు సదానందంకు ఆదివారం అందించారు. నియామకం పట్ల పలువురు రామగిరి కాంగ్రేస్ పార్టీలోని పలువురు నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

## సెస్‌లో అవినీతి జరుగులేదు

చందుర్తి,ప్రభాతవార్త

సెస్‌లో ఎలాంటి అవినీతి,అక్రమాలు చోటుచేసుకోలేదని చందుర్తి సెస్ ఏఈ స్రవంతి అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన పల్లపు కనకయ్య,శిరసు రాములు అనే రైతులు విద్యుత్ స్తంభాల కోసం రుసుం చెల్లించగా,అట్టిరశీదులను బండపల్లి లైన్‌మెన్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. సకాలంలో రశీదులు రైతులకు అందకపోవడంతో ఆందోళన చేయడం జరిగిందన్నారు. ప్రతి రైతు కట్టిన పైసాకు రశీదులు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు ఏమన్నా సమస్యలుంటే సెస్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ హుండీ లెక్కింపు

### -- 20 రోజుల హుండీ ఆదాయం రూ. 15700

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంటలోని శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయ హుండీని సోమవారం ఆలయ ప్రధాన అర్చకులు డింగరి ప్రవీణ్ ఆచార్యులు, స్థానిక కమిటి సభ్యులు, కౌన్సిలర్ల సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. గత మాసం జనవరి 24న ఆలయ పున: ప్రతిష్ట నుండి నేటి వరకు రూ. 15700 హుండీ ఆదాయం వచ్చిందని కమిటి అధ్యక్షుడు ఆకుల మహేందర్ తెలిపారు.

## ఎంపిఓను సన్మానించిన సర్పంచ్‌లు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్ పూర్ మండల ఎంపిఓ శేషయ్య నూరిని సర్పంచ్‌లు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఇటీవల శేషయ్య నూరి మంథని నుంచి కమాన్‌పూర్ మండల పరిషత్‌కు బదిలీపై వచ్చారు. కాగా ఆయనను సన్మానించారు. సన్మానించిన వారిలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జూలపల్లి సర్పంచ్ బొల్లెపల్లి శంకర్ గౌడ్, గుండారం సర్పంచ్ ఆకుల ఒదెలు, పెంచికల్‌పేట సర్పంచ్ కొండ వెంకటేష్, నాగారం సర్పంచ్ ఇటువేన కొమురమ్మ, నీలం సరిత శ్రీనివాస్, తొగరి అన్నపూర్ణ అశోక్ తదితరులున్నారు.

## మైసమ్మ గుడి కూల్చివేత

చందుర్తి, ప్రభాతవార్త.

మండల కేంద్రంలో మోత్కూరావు పేట గ్రామానికి వెళ్లే రహదారి అటవీ ప్రాంతంలో పురాతన మైసమ్మ గుడి ప్రాంతంలో నూతన ఆలయాన్ని నిర్మించగా, అటవీ శాఖ అధికారులు ఆలయాన్ని కూల్చివేసినట్లు గ్రామస్తులు తెలిపారు. చందుర్తి-మోత్కురావుపేట సరిహద్దు అటవీ ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా మైసమ్మ గుడి ఉంది. ఇదే గుడి ప్రాంతంలో నూతన ఆలయం నిర్మించేందుకు గ్రామస్తులు ముందుకు వచ్చి నిర్మాణం చేపట్టగా, అటవీ శాఖ పరిధిలో ఆలయాన్ని నిర్మిస్తున్నారని అటవీ శాఖ అధికారులు గుడిని కూల్చివేసినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఆలయాన్ని కూల్చివేసినట్లు తెలవగానే చందుర్తి, రామన్నపేట, మల్యాల గ్రామాల నాయకులు చందుర్తిలో సమావేశమై రాస్తారోకో చేసేందుకు సిద్ధం కాగా ఎస్ఐ రమేష్ జోక్యం చేసుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు మహర్దశ

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ శ్రీ శ్రీనివాస భవాని శంకర ఆంజనేయ దేవాలయం (టవర్ సర్కిల్)లో వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆలయ నూతన రెనోవేషన్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,జెడ్పి చైర్పర్సన్ దావ వసంతసురేష్,ఇంచార్జి మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దేశాయి,కౌన్సిలర్లు బోడ్ల జగదీష్,పంబాల రామ్‌కుమార్, మల్లికార్జున్, నాయకులు ఆడువాల లక్ష్మణ్,డిష్ జగన్,బండారి నరేందర్, శేఖర్,ఆలయ నూతన కమిటీ లవకుమార్,సత్యయ్య,వెంకటేశం,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ మంగళవారం పర్యటన వాయిదా

**ఈనెల 15న సిఎం కెసిఆర్ కొండగట్టు పర్యటన**
**తేది 14 రాత్రి 8 గంటల నుండి తేది 15 మధ్యాహ్నం 2 గంటల వరకు దర్శనాలు నిలిపివేత**
**హెలిప్యాడ్,పర్యటన ప్రాంతాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

సిఎం కెసిఆర్ 14వ తేదిన కొండగట్టు పర్యటన వాయిదా పడిింది.మంగళవారం భక్తుల రద్దీ కారణంగా సిఎం పర్యటన 15వ తేదికి వాయిదా పడిింది.సిఎం కెసిఆర్ బుధవారం కొండగట్టుకు రానున్నారు.హెలిప్యాడ్,పర్యటన ప్రాంతాలు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించిన మంత్రి కొప్పుల ఈశ్వర్.ఈనెల 15వ తేదిన హెలికాప్టర్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఉదయం 9.40 గంటలకు కొండగట్టు చేరుకుంటారు.ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం దేవస్థానం అభివృద్ధికి ఇటీవలే రూ.100 కోట్లు నిధులు కేటాయించిన దృష్ట్యా ఆలయ అభివృద్ధికి సంబంధించి క్షేత్రస్థాయిలో చేపట్టబోయే పనులపై స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులకు దిశా నిర్దేశం చేస్తారు.అనంతరం ఆలయం వద్దే అధికారులతో సమావేశం నిర్వహిస్తారు. మధ్యాహ్నం 1.00 గంటలకు తిరిగి హైదరాబాద్‌కు వెళతారు.15వ తేదిన కొండగట్టు సిఎం కెసిఆర్ రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను మంత్రి కొప్పుల ఈశ్వర్,జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ దావ వసంత,స్థానిక శాసనసభ్యులు సుంకె రవిశంకర్,జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా,ఎస్పీ ఎ.భాస్కర్,జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత,మంద మకరంద్, తదితరులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పర్యటన ఏర్పాట్లకు అవసరమైన అన్ని ఏర్పాట్లను మంగళవారం ఉదయం కల్లా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.14వ తేది రాత్రి 08.00 గంటల నుండి 15 తేది మధ్యాహ్నం 02.00 గంటల వరకు దర్శనాలు ఉండవు.



**భక్తులు సహకరించాలి**
**జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా విజ్ఞప్తి**

ప్రసిద్ధ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం సిఎం కెసిఆర్ ఈనెల 15వ తేదిన కొండగట్టులో పర్యటిస్తున్న దృష్ట్యా మంగళవారం రాత్రి 8.00 గంటల నుండి బుధవారం మధ్యాహ్నం 02.00గంటల వరకు కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనానికి భక్తులను అనుమతించమని జిల్లా కలెక్టర్ తెలిపారు. భద్రత,పర్యటన ఏర్పాట్ల దృష్ట్యా దర్శనాలు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.ఈ విషయాన్ని గమనించి భక్తులు సహకరించాలని జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా విజ్ఞప్తి చేశారు.

## మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు ధన్యవాదాలు తెలిపిన ఇబ్రహీంనగర్ సర్పంచ్ గంగారెడ్డి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఇబ్రహీంనగర్(శ్రీరాములపల్లి) గ్రామానికి నూతనంగా గ్రామ పంచాయతీ భవనంకు రూ.20 లక్షలు,పల్లె దవాఖాన కొరకు రూ.20 లక్షలు మంజూరు చేయించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను సోమవారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్ లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ధన్యవాదాలు తెలిపిన ఇబ్రహీంనగర్ సర్పంచ్ గంగారెడ్డి.అదేవిధంగా గౌడ సంఘం భవనం మిగులు పని కొరకు నిధులు అడగగా త్వరలోనే పనికి రూ.5 లక్షలు నిధులు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చిన మంత్రి కొప్పుల ఈశ్వర్.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నెరెళ్ల దశగౌడ్,తరల్ల పుల్లయ్య,గౌడ సంఘం అధ్యక్షుడు ముద్దం లక్ష్మణ్‌గౌడ్,తెరాస పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి బొల్లం రమేష్,నేరెళ్ల కరుణాకర్‌రెడ్డి,బత్తిని రాజయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జలపతిరెడ్డి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలి

**ముగ్గురి మృతికి కారకుడైనా వకీల్ దామోదర్‌రావును వెంటనే అరెస్ట్ చేయాలి**
**బార్ అసోసియేషన్ నుండి బహిష్కరించాలి**
**రెండు రోజుల్లో అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తాం**
**రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్‌రెడ్డి**
**జగిత్యాలలో రెడ్డి వర్గీయుల ర్యాలీ,ధర్నా,కలెక్టర్‌కు వినతిపత్రం**


జగిత్యాల,ప్రభాతవార్త :

ముగ్గురి మృతికి కారకుడైనా వకీల్ దామోదర్ రావును వెంటనే అరెస్టు చేయాలని,అలాగే జలపతిరెడ్డి కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్‌రెడ్డి,ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెడ్డి సంఘం అధ్యక్షులు నరహరి జగ్గారెడ్డి,జగిత్యాల రెడ్డి జన సంక్షేమ సంఘం అధ్యక్షులు డా.ఎడమల శైలేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. ప్రభుత్వం సేకరించిన భూమిని కోల్పోయి ఆర్థిక సమస్యల వల్ల ఆత్మహత్య చేసుకున్న జగిత్యాల రూరల్ నర్సింగాపూర్ గ్రామానికి చెందిన రైతు గడ్డం జలపతిరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని వారి ఆత్మహత్యకు కారకులైన న్యాయవాది వెంటనే అరెస్టు చేయాలని రెడ్డి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో రెడ్డి వర్గీయులు జగిత్యాలలో ధర్నా నిర్వహించారు.రెడ్డి కళ్యాణ మండపం నుండి కలెక్టరేట్ వరకు రెడ్డి వర్గీయులు ర్యాలీ నిర్వహించడమే కాకుండా జయశంకర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసి,జగిత్యాల బార్ అసోసియేషన్ నుండి దామోదర్‌రావును బహిష్కరించాలని కోర్టు వద్దకు చేరుకున్న మృతుడి భార్య కూతురుతో పాటు రెడ్డిలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముద్దం ప్రభాకర్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏనుగు సంతోష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సేకరించిన భూమికి సంబంధించిన పరిహారం డబ్బులు ఇప్పించడంలో వకీల్ దామోదర్‌రావు రైతు జలపతిరెడ్డిని ఇబ్బందులకు గురిచేశాడని,ఆయనకు డబ్బులు ఇప్పియ్య కుండా జాప్యం చేయడంతో ఇద్దరు కూతుళ్లతో పాటు జలపతిరెడ్డి ఆత్మహత్య చేసుకున్నాడని దీనికి వకీలే కారణమని దుయ్యబట్టారు.11 రోజులైనా దామోదర్‌రావును అరెస్ట్ చేయడంలో పోలీసులు నిర్లక్ష్యం చేయడాన్ని ఆయన తప్పుబట్టారు.జగిత్యాల డిఎస్పీ రెండు రోజుల్లో అరెస్ట్ చేస్తామని హామీ ఇచ్చారని అలా జరుగని పక్షంలో జలపతిరెడ్డి కుటుంబానికి న్యాయం జరిగేవరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సంతోష్‌రెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కొండగట్టు పర్యటనలో పాల్గొనే ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఈ విషయమై నిరసన తెలుపుతామని చెప్పారు.దామోదర్‌రావును కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రెడ్డి సంఘం ప్రధాన కార్యదర్శి ముస్కు రాంగోపాల్‌రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్‌రెడ్డి, బతికెపల్లి సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, మాజీ ఎంపిపి కాటిపల్లి గంగారెడ్డి, ముదుగంటి రవీందర్‌రెడ్డి, గడ్డం భాస్కర్‌రెడ్డి, బాలెపల్లి రవీందర్‌రెడ్డి, పన్నాల తిరుపతిరెడ్డి, మనోహర్‌రెడ్డి,బండ గోపాల్‌రెడ్డి, ధారం జగన్నాథరెడ్డి,ఎన్నం నర్సింహ్మారెడ్డి, సుదర్శన్‌రెడ్డి,తాటిపర్తి రాజేందర్ రెడ్డి,బోజ రెడ్డి,గోపాల్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, నిశాంత్‌రెడ్డి,భూమారెడ్డి,రాజేశ్వర్‌రెడ్డి,సత్యనారాయణరెడ్డి,వివిధ గ్రామాల నుండి వచ్చిన రెడ్డి వర్గీయులు పాల్గొన్నారు.



## సింగరేణి ఆర్జీ 2ను సందర్శించిన అడ్వైజర్ మైనింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 2 ఏరియాను అడ్వైజర్ మైనింగ్ డిఎన్.ప్రసాద్ సోమవారం సందర్శించారు. ముందుగా జిఎం కార్యాలయంలోని జిఎం ఛాంబర్‌లో సమావేశమై ఏరియాకు సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలపై సర్వే మ్యాప్ ద్వారా చర్చించారు. అనంతరం ఓసిపి 3 ప్రాజెక్టును సందర్శించి, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇంకా మిగిలి ఉన్న రోజుల్లో ప్రతి షిఫ్ట్ వారీగా లక్ష్యంతో కూడిన నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి సాధించడం కోసం అత్యధిక బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓబి తొలగింపు సాధించే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. వారి వెంట జిఎం ఎ.మనోహర్, ఎస్ఓటుజిఎం అబ్దుల్ సలీం, ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, డిజిఎం ఐఇ మురళీ క్రిష్ణ, ఓసిపి 3 మేనేజర్ డి.రమేష్ తదితరులున్నారు.

# దొంగలు, దొంగలు బాబోయ్..

**-వరుస దొంగతనాలతో బెంబేలు ఎత్తున్న స్థానికులు**
**-రెండు నెలల్లో నాలుగు చోరీలు**
**-దొంగలను పట్టుకోని పోలీసులు**

కోనరావుపేట,ప్రభాతవార్త



వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనలకు గురిఅవుతున్నారు. పోలీస్‌స్టేషన్‌కు కూత వేట దూరంలో రెండు నెలలుగా వరుసగా చోరీలు జరుగుతున్నాయి. ఆదివారం రాత్రి కూడా దొంగతనం జరుగడంతో స్థానికులు బెంబేలు ఎత్తుతున్నారు. నాలుగు చోరీలు జరిగినప్పటికి, ఇప్పటి వరకు దొంగలను పోలీసులు పట్టుకోకపోవడంతో స్థానికంగా విమర్శలు తలెత్తుతున్నాయి. కోనరావుపేట మండల కేంద్రంలోనే రెండు నెలల్లోనే నాలుగు చోరీలకు దొంగలు పాల్పడ్డారు. ఆదివారం రాత్రి పండుగా పురస్కరించుకోని గ్రామానికి చెందిన కస్తూరి రాజేందర్ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరబడి, సెల్ఫ్‌లో ఉన్న రూ.1.79 వేలను ఎత్తుకెళ్లారు. దీంతో బాధితుని ఫిర్యాదు మేరకు క్లూస్ టీంతో ఘటన స్థలానికి చేరుకోని ఎస్ఐ రమాకాంత్ దర్యాప్తు చేస్తున్నారు. అదేవిధంగా కొద్ది రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన బోయిన లింబాద్రి దుకాణంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరబడి రూ.8 వేల నగదుతో పాటు మద్యం సీసాలను ఎత్తుకెళ్లారు. బతుకుదెరువు కోసం వలస వచ్చిన జీవనం సాగిస్తున్న రాజస్తాన్‌కు చెందిన మహేంద్ర పాల్‌కు ఇంట్లో కొందరు వ్యక్తులు చోరబడి రూ.40 వేల నగదును ఎత్తుకెళ్లారు. మామిడి రాజ్‌కుమార్ చెందిన దుకాణంలోకి దుండగుల ప్రవేశించి, అందులో ఉన్న రూ.3 వేల నగదు, మద్యం సీసాలను ఎత్తుకెళ్లారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా గత కొద్ది రోజులుగా కొందరు యువకులు చెడు వ్యసానాలకు బానిసలై ఇలాంటి సంఘటనలకు పాల్పడుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. రాత్రి వేళలో యువకులు రోడ్ల పైనా గడపడం, మద్యానికి బానిసలై, ఆమత్తులో ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నట్లు స్థానికులు,పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా రాత్రి వేళల్లో యువకులు బయట తిరుగకుండా తల్లిదండ్రులు కూడా బాధ్యతగా వ్యవహరించి, వారిని బయటకు వెళ్లకుండా కట్టడి చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పోలీస్‌లు రాత్రి వేళల్లో గస్తీలు తిరుగుతున్నా, సమీపంలోనే పోలీస్‌స్టేషన్ ఉన్నప్పటికి వరుసగా దొంగతనాలు చేస్తుండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా పోలీసుల రాత్రి వేళల్లో తిరిగే యువకుల పై నజర్ పెట్టి, దొంగతనాలను అరికట్టాలని స్థానికులు పోలీసులను కోరుతున్నారు. రోడ్లపైనా వెళ్లుతున్న వాహనాలకు ఫైన్‌లో వేసేందుకు పోలీసులకు ఉన్న శ్రద్ధ, చోరీలను అరికట్టేందుకు ప్రత్యేక చోరవ తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. గతంలో కూడా నిమ్మపల్లి, కొలనూర్ గ్రామాల్లో వరుసగా చోరీలు చోటు చేసుకున్నప్పటికి,ఇప్పటి వరకు పోలీసులు ఆ దొంగలను పట్టుకోలేదనే విమర్శలు ఉన్నాయి. ఈ విషయమై ఎస్ఐ రమాకాంత్‌ను వివరణ కోరగా, దొంగతనాల జరుగకుండా రాత్రి వేళల్లో గస్తీని తీవ్రం చేశామన్నారు. దుకాణాల వద్ద యజమానులు తప్పకుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇప్పటికే క్లూసు టీంతో ఆధారాలను సేకరించామని, త్వరలోనే దొంగలను పట్టుకుంటామన్నారు. అదేవిధంగా గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు సంచరిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఇండ్లలో నగదు,విలువైనా వస్తువులను నిల్వ చేయకుండా, బ్యాంకుల్లో భద్రపరుచుకోవాలన్నారు. గ్రామాలకు వెళ్లే సమయంలో పోలీసులకు, పక్కింటి వారికి సమాచారం ఇవ్వాలన్నారు.

## గుంటి రాజమౌళికి పోలీస్ అతి ఉత్కృష్ట సేవా పతకం

**గుడ్ సర్వీస్‌గా 50 రివార్డులు, 135 క్యాష్ రివార్డులు**

చిగురుమామిడి, ప్రభాతవార్త




కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎస్బీ (స్పెషల్ బ్రాంచ్) లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తు సమర్ధవంతమైన సేవల్ని అందించినందుకు గాను గుంటి రాజమౌళికి ప్రభుత్వం పోలీస్ అతి ఉత్కృష్ట సేవా పతకాన్ని అందజేసినట్లు పోలీస్ శాఖ తెలిపింది. ప్రస్తుతం చిగురుమామిడి, గన్నేరువరం, తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రాజమౌళికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎంపిక చేయగా, పోలీస్ కమిషనర్ సుబ్బారాయుడు గారి చేతుల మీదుగా సోమవారం రోజున ఈ పతకాన్ని అందుకున్నారు. 1989వ సంవత్సరంలో పోలీస్ డిపార్టుమెంట్‌లో చేరిన రాజమౌళి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సేవా పతకం, తెలంగాణ గవర్నమెంట్‌లో ఉత్తమ సేవా పతకాలు, గుడ్ సర్వీస్ ఎంటర్‌లో 50 రివార్డులతో బాటు 135 క్యాష్ రివార్డులు కూడా అందుకున్నారు. గతంలో ఇల్లంతకుంట, ఎల్ఎండీ కాలనీ, కరీంనగర్ టూ-టౌన్, చొప్పదండి పోలీస్ స్టేషన్‌లలో విధులు నిర్వహించారు. అతి ఉత్కృష్ట సేవా పతకం పొందిన రాజమౌళిని వివిధ పోలీస్ స్టేషన్‌లలోని హెడ్‌కానిస్టేబుల్స్, సిబ్బంది అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## సర్పంచ్ కొండయ్యను పరామర్శించిన జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని లలితాపూర్ గ్రామ సర్పంచ్ మర్రి కొండయ్య భార్య వనజ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. సోమవారం కరీంనగర్ సుడా చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ కొండయ్యను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు రొడ్డ పృథ్వీరాజ్, రామంచ గోపాల్‌రెడ్డి, బొట్ల కిషన్, నల్ల వంశీధర్‌రెడ్డి, ఎనగందుల సుదర్శన్, బొల్ల మురళి, ఉపసర్పంచ్ నెల్లి మురళి, వార్డు మెంబర్ బోద రాజశేఖర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పురం అనిల్, శాతరాజు యాదగిరి, నెల్లి శంకర్, బోయిని వెంకటేష్, గంగుల రవి నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం జీపిల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

**చేసిన పనులకు బిల్లులు రాక మానసిక ఆందోళనలో సర్పంచ్‌లు**
**సర్పంచ్‌ల పరిస్థితులపై మాట్లాడేందుకు సిఎం అనుమతివ్వాలి**
**నిధుల్లేక గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆవేదన**
**గ్రామాలాభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి**
**సిఎం కెసిఆర్‌కు బతికెపల్లి సర్పంచ్ శోభారాణి లేఖ**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థల పట్ల చిన్న చూపు చూస్తున్నాయని,అలాగే గ్రామ పంచాయతీలకు ప్రభుత్వాలు నిధుల విడుదలలో జాప్యం చేస్తుండడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడిందని,వెంటనే నిధులు విడుదల చేయాలని జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షురాలు,పెగడపెల్లి మండలం బతికెపల్లి గ్రామ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, గ్రామాల్లో కుంటుపడుతున్న అభివృద్ధి,నిధుల విడుదల,సర్పంచ్‌ల ఆత్మహత్యలు తదితర సమస్యల గురించి చర్చించేందుకు సిఎం కెసిఆర్ సర్పంచు లతో మాట్లాడేందుకు అవకాశం కల్పిం చాలని కోరారు. గ్రామ పంచాయతీ సర్పం చ్‌లు ఎదుర్కొ ంటున్న సమస్యల గురించి, వాటిని పరిష్క రించాలని కోరుతూ సర్పంచ్ శోభా రాణి ముఖ్య మంత్రి కెసిఆర్‌కు సోమ వారం ఒక లేఖ రాసారు. గత ఏప్రిల్,సెప్టెంబర్, అక్టోబర్, డిసెంబర్, ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలలకు సంబంధించి రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు పెండింగ్‌లో ఉన్నాయని అట్టి నిధులు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని లేఖలో కోరారు.గ్రామాల్లో అప్పుచేసి సర్పంచుల అభివృద్ధి పనులు చేస్తే నెలలు గడుస్తున్నా బిల్లులు ట్రెజరీల్లో పాస్ కాకపోవడంతో మనస్తాపానికి గురై కొందరు సర్పంచులు ఆత్మహత్యలు చేసుకుంటు న్నారని ఈ దుస్థితి తెలంగాణలో ఉండడం బాధాకరమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం,కేంద్రం 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయకపోవడంతో సిబ్బంది జీతాలకు ,ట్రాక్టర్ కిస్తులు, ఇతర అవసరాలకు డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని,విధిలేని పరిస్థితుల్లో సర్పంచులు స్వంతంగా ఖర్చులు పెట్టు కుంటున్నామని, చేసిన అప్పులు పెరిగి సర్పంచు లకు తలకు మించిన భారంగా మారిందని శోభారాణి వాపోయారు. సర్పంచ్‌లకు అను మతులు లేకుండానే కరెంట్ బిల్లులు వసూలు చేస్తున్నట్లుగానే నిధులు సకా లంలో అంది వ్వాలన్నారు. జనాభా ప్రాతిపాదికనా గ్రామ పంచాయతీలకు నిధులి వ్వాలని,కేంద్రం నుండి గ్రామాలకు వచ్చే నిధుల వివరాలను రాష్ట్ర ప్రభుత్వం మాకు తెలుపడం లేదని శోభారాణి వాపోయారు.బిల్లులు రాక,జిపిల్లో నిధులు లేక ప్రజలకు సమా ధానం చెప్పుకోలేక సతమతమవుతూ కొన్ని చోట్ల సర్పంచ్‌లు దినసరి కూలీలుగా మారారని ఇంతకంటే ఘోరం ఏముంటదని శోభారాణి ప్రభుత్వం తీరును ప్రశ్నించారు.అంతే కాకుండా కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు ఇచ్చిన నిధులను దారిమళ్లిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటుందని,స్థానిక సంస్థల పట్ల చిన్నచూపు చూస్తూ,నిర్వీర్యం చేస్తున్నాయని శోభారాణి లేఖలో ఆరోపించారు.గతంలో ధర్మపురి పర్యటనలో ప్రతి పంచాయతీకి రూ.10 లక్షలు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్ జగిత్యాల జిల్లాలోని 380 గ్రామ పంచాయతీలకు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రత్యేక నిధులు విడుదల చేయాలని,ఈ విషయంపై నేడు కొండగట్టుకు వస్తున్న కెసిఆర్ ప్రకటన చేయాలని శోభారాణి డిమాండ్ చేశారు.కేంద్రం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులను విడుదల చేసి గ్రామాలాభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ శోభారాణి సిఎంను కోరారు.

## విద్యుత్ కోతలు ఆపకపోతే సెస్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్**

**- సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆందోళన**

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త :

వ్యవసాయానికి విద్యుత్ కోతలు ఆపకపోతే సెస్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ హెచ్చరించారు. వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సెస్ కార్యాలయం వరకు వెళ్లి దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణలో కరెంట్ కోతలుండగా దేశం మొత్తం 24 గంటల సరఫరా చేస్తామని కెసిఆర్ అంటున్నారని ఎద్దేవా చేశారు. రైతులకు అండగా ఉండేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు, రైతులకు అండగా కాంగ్రెస్ పోరాటం చేస్తుందని ఆయన తెలిపారు. సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉచితంగా 24 గంటలు కరెంట్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తరువాత కల్లబొల్లి మాటలు చెబుతున్నారని ఆరోపించారు. క్షేత్రస్థాయిలో కరెంట్ సరఫరా ఎలా ఉందో పరిశీలనకు రావాలని సవాల్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని ఆరోపించారు. కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి



జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు ఉచిత విద్యుత్ 24 గంటలు ఇస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సెస్ ఎండికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు ఆకునూరి బాల్‌రాజ్, కూస రవీందర్, కామని వనిత, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె గౌస్, తాటి ప్రభాకర్, చిలుక రమేష్, జడ్పీటీసీ నాగం కుమార్, పట్టణ, మండల అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, సాగరం వెంకటస్వామి, జలగం ప్రవీణ్, ఎళ్ల బాల్‌రెడ్డి, దొమ్మాటి నర్సయ్య, హమీద్, ఫిరోజ్ పాషా, చింతకింది రామస్వామి, పాసుల వెంకన్న, ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్, సర్పంచ్ ప్రదీప్, మర్రి శ్రీనివాస్ రెడ్డి, పొన్నాల పర్శరాములు, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల చిరకాల కోరికను నెరవేర్చిన రామగుండం ఎమ్మెల్యే

**- టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల చిరకాల కోరికను బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నెరవేర్చారని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. సింగరేణి ఆర్జీ 2 ఏరియా వర్క్‌షాప్‌లో సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్, టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చిత్ర పటాలకు సోమవారం ఆయన పాలాభిషేకం చేశారు. రామగుండంలో మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయాలని ఎన్నో ప్రభుత్వాలను కోరిన ఆ కలను సాకారం చేసుకోలేకపోయామని, ఇక ఆ కల కలగానే మిగిలిపోతుందేమో అని ఈ ప్రాంత కార్మిక వర్గం అనుకుంటున్న తరుణంలో ఎమ్మెల్యే చందర్ పట్టుదల వద్ద సాధ్యమైందని అన్నారు. ఎన్నో మార్లు సిఎం కెసిఆర్, మంత్రి హరీష్ రావులకు విజ్ఞప్తి చేసి ఒత్తిడి తీసుకు రావడం వల్లనే ఈ ప్రాంతంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు అయ్యిందని, అంతేగాకుండా మెడికల్ కాలేజీలో సింగరేణి కార్మికుల పిల్లలకు ప్రత్యేక సీట్లు సాధించడమే కాకుండా ప్రత్యేక వార్డును కేటాయించేలా, రామగుండం మెడికల్ కాలేజీకి సింగరేణి మెడికల్ కాలేజీగా పేరు పెట్టే విధంగా కూడా అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వాన్ని రామగుండం ఎమ్మెల్యే ఒప్పించారని అన్నారు. ఈ ప్రాంత ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే చందర్‌కు సింగరేణి కార్మిక వర్గం అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జిఎం కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, సురేందర్, దశరథం, మల్లేశ్వర రావు, రవీందర్, కొమురయ్య, అశోక్, రామశర్మ, శ్రీనివాస్, కృష్ణా రావు, కార్మికులు పాల్గొన్నారు.




## సింగరేణి ఆర్జీ 2లో ఫ్యామిలీ డే వేడుకలను ఘనంగా నిర్వహిస్తాం

**- జిఎం ఎ.మనోహర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఈ నెల 17న స్థానిక సిఇఆర్ క్లబ్‌లో మెంబర్స్‌కు సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో ఫ్యామిలీ డే వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని ఏరియా జిఎం ఎ.మనోహర్ పేర్కొన్నారు. ఏరియా డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ ఫ్యామిలీ డే వేడుకలకు సంబంధించిన కార్యక్రమాల వివరాలను ఒక ప్రకటనలో వివరించారు. ఈ నెల 15న మహిళా ఉద్యోగులకు, ఉద్యోగస్తుల గృహిణులకు, పిల్లలకు క్యారమ్స్, చెస్, షటిల్, బ్యాడ్మింటన్ బాల్, బాల్ ఇన్ బాస్కెట్, బెలూన్ ట్రేడ్ తదితర ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 16న ఉద్యోగస్తులకు, 15 సంవత్సరాల పైబడిన పిల్లలకు లాన్ టెన్నిస్, టేబుల్ టెన్నిస్, బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, షటిల్, బ్యాడ్మింటన్, క్యారమ్స్ చెస్ తదితర ఆటల పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. గెలుపొందిన వారికి ఫ్యామిలీ డే రోజున జిఎం ఎ.మనోహర్ చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం భోజనాలు ఏర్పాటు చేస్తామని, సిఇఆర్ క్లబ్ మెంబర్స్ తమ తమ కుటుంబ సభ్యులతో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## కనీస వసతులు కల్పించాలని కలెక్టర్‌కు వినతి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టల్స్‌లో, గురుకులాల్లో కనీస వసతులు కల్పించాలని కోరుతూ పెద్దపల్లి కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణకు బిసి వెల్ఫేర్ యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి ఇజ్జగిరి సాకేత్ వినతి పత్రాన్ని అందజేశారు. పెద్దపల్లి కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణను ఆయన కలిసి ఈ వినతి పత్రాన్ని సమర్పించారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాల, కళాశాలల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని, కళాశాలలపై చర్యలు తీసుకొని విద్యార్థులను ఆదుకోవాలని ఈ వినతి పత్రం ద్వారా కలెక్టర్‌ను ఆయన కోరారు.

## శ్రీ తిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కృషి చేస్తున్నాం

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



జనగామ శ్రీ తిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కృషి చేసు _న్నామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సోమవారం మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి పురాతనమైన ఈ ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా స్వామివారి కల్యాణం, రథోత్సవం ఎంతో ఘనంగా జరుగుతుందని, గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి, జాగరణ చేయడం ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. బడ్జెట్ సమావేశంలో ఆలయ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని కోరగా, సంబంధిత మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జనగామ కవిత సరోజిని, దాతు శ్రీను, వేగోలపు శ్రీను, ఆలయ కమిటీ సభ్యులు జనగామ నర్సయ్య, తోకల రమేష్, ఆడబత్తుల మల్లేశం, బొడ్డు చంద్రయ్య, డాక్టర్ చక్రపాణి, వెయ్యిగండ్ల శ్రీమ, కృపాకర్ రావు, మొండయ్య, అక్కటి శంకర్, కలవేన రవీందర్, దుర్గం భూమయ్య తదితరులున్నారు.

## కాంగ్రెస్ ఓబిసి సెల్ మండల అధ్యక్షునిగా అల్లం కుమారస్వామి

ముత్తారం, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ ముత్తారం మండల ఓబిసి సెల్ అధ్యక్షునిగా అల్లం కుమారస్వామి నియమితులయ్యారు. మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు పెండ్యాల మహేష్, మంథని నియోజక వర్గ ఓబిసి సెల్ అధ్యక్షులు గోటికార్ కిషన్ జీ ముత్తారం మండల ఓబిసి సెల్ అధ్యక్షునిగా అల్లం కుమారస్వామిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సోమవారం మంథనిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అల్లం కుమారస్వామికి నియామకపు పత్రం అందజేశారు. తనపై ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవి అప్పగించినందుకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు, జిల్లా ఓబిసి సెల్ ఉపాధ్యక్షులు పెండ్యాల మహేష్, మంథని నియోజక వర్గ ఓబిసి సెల్ అధ్యక్షులు గోటికార్ కిషన్ జీ, సహకరించిన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, ముత్తారం మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీలకు కుమారస్వామి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ ఓబిసి సెల్ విభాగంలో తమవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, యువజన మండల అధ్యక్షులు బియ్యాని శివకుమార్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జక్కుల సాయి గౌడ్ తదితరులున్నారు.

## ఫిబ్రవరి 21లోపు ఆసక్తి గల సప్లైదారులు కొటేషన్‌లు సమర్పించాలి

**- అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఫిబ్రవరి 21లోపు ఎస్సీ పెట్టి యూనిట్ల సరఫరాకు ఆసక్తి గల సప్లైదారులు కొటేషన్లు సమర్పించాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 2018-19 సంవత్సరానికి సంబంధించి షెడ్యూల్ కులాల ప్రణాళికలో 50వేల రూపాయల విలువ పెట్టి యూనిట్లు 205 మంజూరు కాగా, అందులో 184 మంది లబ్ధిదారులు వివిధ యూనిట్లను ఎంపిక చేసుకునేందుకు అంగీకార పత్రాలు సమర్పించారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఆసక్తి గల సప్లైదారులుయూనిట్లకు సంబంధించిన కొటేషన్లు జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం పెద్దపల్లి కార్యాలయంలో ఫిబ్రవరి 1లోగా అందజేయాలని పేర్కొన్నారు.

## టిఎస్‌జిఎల్ఐ కొత్త ఫారంలో దరఖాస్తులు సమర్పించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులు టిఎస్‌జిఎల్ఐ కొత్త ఫారంలో దరఖాస్తులు సమర్పించాలని కరీంనగర్ జిల్లా భీమా కార్యాలయం సహాయ, సంచాలకులు ఎండి.ముర్తుజా ఒక ప్రకటనలో తెలిపారు. టిఎస్‌జిఎల్ఐ పాలసీదారులకు సత్వర సేవలు అందించడంలో భాగంగా పని విధానాన్ని సరళీకరించి సేవా విభాగాల దరఖాస్తు ఫారాలను నవీకరించి టిఎస్‌జిఎల్ఐ వెబ్ సైట్ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పాత దరఖాస్తులు నేటి నుంచి స్వీకరించబడుతాయని తెలుపుతూ పాలసీ దరఖాస్తుల, లోన్ దరఖాస్తు, రీఫండ్, ఇతర కొత్త దరఖాస్తులు టిఎస్‌జిఎల్ఐ వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకొని సమర్పించాలని సూచించారు.

## నగర పాలక సంస్థ, విద్యుత్ శాఖ అధికారులు సందీప్ మృతికి బాధ్యత వహించాలి

**- ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ డిమాండ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్‌లో పారిశుద్ధ్య కార్మికునిగా కొనసాగుతున్న ఆయిళ్ల సందీప్ తన విధుల్లో భాగంగా చెత్త తీస్తుండగా వేలాడి ఉన్న విద్యుత్ తీగ తగిలి తీవ్రంగా గాయపడి, హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడని, అతని మృతికి నగర పాలక సంస్థ, విద్యుత్ శాఖ అధికారులు బాధ్యత వహించాలని ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ డిమాండ్ చేశారు. గోదావరిఖని ఐఎఫ్‌టియు కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మృతుని కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగంతోపాటు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు మల్యాల దుర్గయ్య, కొండ్ర మొగిలి, శ్రావణ్, శ్రీకాంత్, శివ కుమార్ తదితరులున్నారు. అదేవిధంగా మృతుడు సందీప్ కుటుంబాన్ని బిజెపి రాష్ట్ర నాయకురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్ పరామర్శించారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని, కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని, కుటుంబానికి 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. మరో ప్రకటనలో సిపిఐ నాయకులు కె.కనకరాజ్, మద్దెల దినేష్‌లు ఈ సంఘటనపై విచారణ చేపట్టాలని, మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**

జిల్లాలో దీర్ఘకాలికంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ అన్నారు. టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా శాఖ పిలుపు మేరకు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని దశల వారి పోరాటంలో భాగంగా సోమవారం ఆసిఫాబాద్ తహసీల్దార్ కార్యాలయం ముందు జర్నలిస్టులు ధర్నా చేసి తహసీల్దార్ రామ్ మోహన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసిఆర్ జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. చాలీచాలని వేతనాలతో జర్నలిస్టులు జీవితాలు గడుపుతున్నారని సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం సరైంది కాదన్నారు. వెంటనే వర్కింగ్ జర్న లిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించి ప్రభుత్వ పరంగా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల హెల్త్ కార్డులు సరిగా పనిచేయడం లేదని వెంటనే హెల్త్ కార్డు సమస్య పరిష్కరించి జిల్లా కేంద్రంలో వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



ఇదే పోరాట స్ఫూర్తితో రెండు దఫాల ఆందోళన కార్యక్రమాలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ కౌనిల్ సభ్యుడు ఎస్ వేణుగోపాల్, జిల్లా అక్రిడిటేషన్ కమిటి మెంబర్ ప్రకాష్‌గౌడ్, టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా ఉపాధ్యాక్షుడు కృష్ణం రాజు, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షుడు బిక్కజి, జిల్లా ఉపాధ్యాక్షుడు రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శులు దేవునూరి రమేష్, అబ్దుల్ హ న్నన్,కార్య నిర్వాహక కార్యదర్శి నితీష్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు వారణాసి శ్రీనివాస్, సయ్యద్ సోజర్, జర్నలిస్టులు మేకల శ్రీనివాస్, దాసరి సురేష్, జానకిరామ్, రాధాకృష్ణచారి, రాజు కుమార్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బైక్ ఢీ... ఇద్దరు మృతి

**బెజ్జూర్,ప్రభాతవార్త :**





బెజ్జూర్ మండలంలోని మర్తిడి గ్రామానికి సమీపంలో ఆదివారం అర్ధ రాత్రి రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో మార్గ మధ్యలో ఒకరు మృతిచెందగా చికిత్స పొందుతూ మరొకరు మృతిచెందారు. మృతులు బొంబాయిగూడ గ్రామానికి చెందని బంధువుల ఇంటికి శుభకార్యం నిమిత్తం వెళ్లి బైకుపై తిరిగి వస్తుండగా మర్తిడిగ్రామానికి సమీపంలో ఎదురుగా వస్తున్న ఇసుక ట్రాక్టర్ ఢీ కొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. స్థానికుల సమాచారం మేరకు ఎస్ఐ వెంకటేష్ సంఘటనా స్థలానికి చేరుకుని శతగాత్రులను చికిత్స నిమ్తిం ఆసుపత్రికి పంపించారు. తిక్కపల్లి గ్రామానికి చెందిన ఎల్లూరి లింగయ్య(45), మహారాష్ట్రంలోని జంబుగా గ్రామానికి చెందిన దందెర బాలాజీ (50) అనే వ్యక్తులు మృతి చెందారు. పాపన్ పేట గ్రామానికి చెందిన బుజాడి బాజాలీ అనే వ్యక్తికి గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మృతుడు ఎల్లూరి లింగయ్య తండ్రి ఎల్లూరి బాలాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మర్తిడి గ్రామానికి చెందిన డ్రైవర్ అక్రమ్ అలిని అందుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**వాంకిడి,ప్రభాతవార్త :**



జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం వాంకిడి తహసీల్దార్ రహిమోద్దీన్‌కు టీయూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యులు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేస్తూ సామాజిక స్పృహతో చాలీచాలని వేతనాలతో జర్నలిస్టులు పనిచేస్తున్నా రని, వర్కింగ్ జర్నలిస్టులకు దీర్ఘకాలికంగా ఉన్న సమ స్యలతో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సిరా చుక్కలను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న పాత్రికేయుల జీవన వ్యవస్థ చిన్న బిన్నం అయిందని వారికి ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయని వాపోయారు. విలేకరులు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించి డబుల్‌బెడ్‌రూం ఇల్లు నిర్మించాలని తెలిపారు. పేదరికంతో మగ్గుతున్న పాత్రికేయులపై ప్రభుత్వం దృష్టిసారించి హెల్త్ కార్డు వయస్సు పైబడిన పాత్రికేయులకు పించన్ వంటి సదుపాయాలు కల్పించి పాత్రికేయులను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం టీయూడబ్ల్యూజే (ఐజేయు) సభ్యులు రత్నం తిరుపతి, రాజేశ్వర్, రాకేష్, శ్రీనివాస్, కిషన్, అరుణ్ పాల్గొన్నారు.

## విద్యావంతులుగా తీర్చిదిద్దాలి

**జైనూర్,ప్రభాతవార్త :**



ప్రతీ ఒక్కరు వారి వారి పిల్లను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని జైనూర్ సీఐ రామకృష్ణ, ఎస్ఐ మధుకర్‌లు తెలిపారు. సోమవారం జైనూర్ మండలంలోని మర్కగూడ , కోలాంగూడా గ్రామంలో పోలీసులు మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని, ప్రతీ ఒక్కరు వారి వారి పిల్లలను చదివిపించాలని సూచించారు. గ్రామానికి చెందిన 10 మంది చిన్నారులకు స్వేటర్లు, 40 మంది వృద్ధులకు బ్లాంకెట్లు అందించారు. గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబానికి నెలకు సరిపడ నిత్యవసర సరుకులు, 3 వేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యాక్షులు చిర్లె లక్ష్మణ్, మాజీ మార్కెట్ కమిటి డైరెక్టర్ ఆత్రం శంకర్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

**జైనూర్,ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివీద్ధి సాధ్యపడుతుందని పార్టీ మండల అధ్యక్షుడు ముఖిద్ అహ్మద్, నాయకులు రఫియోద్దీన్, అయ్యుబ్‌ఖాన్‌లు అ న్నారు. సోమవారం జైనూర్ మండలంలోని రాసిమెట్ట, భూసిమెట్ట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న హాత్‌సే హాత్ జోడో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో టీఆర్ఎస్, కేంద్రంలో బీజేపి పార్టీలు అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజల ఎనలేని గోసలు పడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఇస్లాం, కోటేష్, తౌఫిక్, తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో జర్నలిస్టుల వినతి

**బెజ్జూర్,ప్రభాతవార్త :**

బెజ్జూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జర్నలిస్టుల సమస్యలు పరి ష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే(ఐజేయు) సభ్యులు విన తిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి అందాల్సిన సంక్షేమ పథకాలు అందకుండా పోతు న్నాయని విలేకరులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాత్రికేయులకు ఇళ్ల స్థలాలను కేటాయించి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వాలని వారు కోరారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా కార్యదర్శి బొజ్జ మహేష్, నాగేష్, మహేందర్, శ్రీనివాస్, మోహన్, శ్రీనివాస్, శ్రీధర్,నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## సమస్యను త్వరలో పరిష్కరిస్తాం

**ఆదిలాబాద్, ప్రభాతవార్త:**



వినియోగదారులు ఇచ్చిన అర్జీలను పరిశీలించి త్వరలో వారి సమస్యను పరిష్క రిస్తామని సీజీఆర్ఎఫ్ చైర్మన్ ఈశ్వరయ్య అ న్నారు. తలమడుగు మండల కేంద్రంలో గల సబ్ స్టేషన్ ప్రాంగణంలో తలమడుగు, తాంసి, భీంపూర్ మండలాల రైతుల, విద్యుత్ వినియోగదారుల సమస్యలపై సోమవారం విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను తలమడుగు విద్యుత్ అధికారి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన కమిటీ సభ్యులకు సమస్యల పట్ల అర్జీలను అందజేశారు. ముఖ్యంగా రైతులకు 24గంటల కరెంట్ అందడం లేదని, వీటిపై తలమడుగు రైతు వ్యవసాయ సొసైటీ వైస్ చైర్మన్ నల్ల పద్మాకర్‌రెడ్డి అర్జీని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన మండల ఏఈ సతీస్‌కుమార్‌ను శాలువాతో సన్మానించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈలు సతీష్‌కుమార్, శ్రావణ్‌కుమార్, మనోజ్, ఏడీఈ మహేందర్, సబ్ ఇంజనీర్ సాయి కృష్ణ, మోహన్ ప్రసాద్, రుయ్యాడి సర్పంచ్ పోతారెడ్డి, కిసాన్ సంఘ్ అధ్యక్షులు, విద్యుత్ ఫోరం మెంబర్ సరసన్ భూమారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై దృష్టిసారించాలి

**- తహసిల్దార్ శ్యాంసుందర్**

**ముధోల్, ప్రభాతవార్త :**

ప్రజాసమస్యలపై దృష్టిసారించాలని ముధోల్ తహసిల్దార్ శ్యామ్‌సుందర్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ముధోల్ తహసిల్దార్ కార్యాలయంలో ప్రజాఫిర్యాదుల విభాగం నిర్వహించారు. ఈ సందర్భంగా




హాజరై ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. అనంతరం తహసిల్దార్ శ్యాంసుందర్ మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని, ఆర్జీలు పెండింగ్‌లో ఉంచకూడదని పేర్కొన్నారు. సర్పంచ్ రాజేంధర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గత ఏడాది లక్షలు ఖర్చుచేసి పున: ప్రారంభించిన శస్త్ర చికిత్సలు ఒకరోజు చేసి ఆపివేశారు. ఏడాది నుంచి ఎలాంటి శస్త్ర చికిత్సలు చేయలేదని, దీనివలన ప్రైవేటు ఆసుపత్రులకు పోయి ప్రసవాలు చేయించుకోవాల్సి వస్తుందన్నారు. పేద ప్రజలకు ఒక్కో ప్రసవానికి 30 వేలు నష్టపోతున్నారు. కేసీఆర్ కిట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవానికి అందించే 12,13 వేల సాయం కూడా కోల్పోతున్నారని అన్నారు. ఇక్కడ శస్త్ర చికిత్సల నిపుణుల్ని నియమించాలని కోరారు. శవ పరీక్షల కోసం పురుష నర్సును నియమించాలని, అలాగే ముధోల్ పరిధిలోని చెరువులను, తూము, హలాంగ్‌లు సరిపోకపోవడంతో నీటి పారుదల లేక రైతులు నష్టపోతున్నారని అన్నారు. దీనికి స్పందించిన తహసిల్దార్ నీటిపారుదల ఏఈకి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. వైద్య అధికారులు కూడా ప్రజాఫిర్యాదులో పాల్గొనాలని, ఆసుపత్రిలో ఆపరేషన్స్‌ని మళ్లీ తిరిగి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

**కౌటాల,ప్రభాతవార్త :**

కౌటాల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలోని ఆవరణంలో జర్నలిస్టులు జిల్లా టీయూడబ్ల్యూజే(ఐజేయు) పిలుపు మేరకు ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని నిరసన తెలిపారు. అనంతరం జర్నలిస్టులు సీనియర్ అసిస్టెంట్ దౌలత్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**-ఐటీడీఏ ఏపీఓ (జనరల్)**

**కనక భీంరావు**

ఉట్నూర్, ప్రభాతవార్త:



ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఐటీడీఏ ఏపీఓ కనక భీంరావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలంటూ అర్జీలను సమర్పించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాణి మండలం పంగిడి మాదర గ్రామానికి చెందిన సోయం లచ్చు తనకు గిరి వికాసం పథకం కింద బోరు, విద్యుత్ మోటార్ మంజూరు చేయాలని, భీంపూర్ మండలం ఇంద్రనగర్ గ్రామానికి చెందిన ఆత్రం మీరాబాయి తనకు రెండు పడక గదుల ఇల్లు మంజూరు చేయాలని, బీర్‌నంది గ్రామానికి చెందిన బానవత్ కుమలబాయి ఆర్ఓఎఫ్ఆర్ భూమిని వీరాసత్ చేయాలని, గుడిహత్నూర్ మండల కేంద్రానికి చెందిన జె. రమేశ్ తనకు స్వయం ఉపాధికి రుణం మంజూరు చేయాలని కోరారు. స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలంటూ దరఖాస్తులు సమర్పించారు. ఆయా అర్జీలను పరిశీలించిన ఏపీఓ శాఖల వారీగా కేటాయించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ప్రజావాణిలో అదనపు వైద్య ఆరోగ్య శాఖ అధికారి కొమురం బాలు, ఏపీఓ (పీవీటీజీ) ఆత్రం భాస్కర్, ఓఎస్డి కిష్టయ్య, ఏఓ రాంబాబు, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, డీపీఓ ప్రవీణ్, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర రహదారిపై లారీ బోల్తా

తాంసి, ప్రభాతవార్త:



మండలంలోని పొన్నారి అంతర్రాష్ట్ర రహదారిపై లారీ బోల్తా పడిన సంఘటన ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. ఆదిలాబాద్ నుంచి మహారాష్ట్ర వైపు సిమెంట్ లోడుతో వెళ్తున్న బల్కర్ ట్రక్ ప్రమాదవశాత్తు అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డాడు.

## రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-బోథ్ అసెంబ్లీ ప్రబారి కొంగ సత్యనారాయణ**



తాంసి, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బోథ్ అసెంబ్లీ ప్రబారి కొంగ సత్యనారాయణ అన్నారు. మండలంలోని గిరిగాం శక్తి కేంద్రంలో ప్రజా గోస.. బీజేపీ భరోసా కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈసమావేశానికి బోథ్ అసెంబ్లీ ప్రబారి కొంగ సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో ప్రజల్ని మోసం చేస్తున్నారన్నారు. కుటుంబ మోసపూరిత పాలనను అంతమొందించి బీజేపీ ప్రభుత్వం రావడమే ధ్యేయంగా ప్రజలకు తెలిసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సాకటి దశరథ్, బోథ్ అసెంబ్లీ కన్వీనర్ సూర్యకాంత్ గిట్టే, జిల్లా ఉపాధ్యక్షులు సామ సంతోష్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి రామారావు, మండల అధ్యక్షులు సోమ ప్రవీణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ముక్కెర సుభాష్, శక్తి కమిటీ ఇన్‌చార్జి గంగాధర్, బూత్ అధ్యక్షులు మెస్రం సీతారాం, జ్ఞానేశ్వర్, ఉప సర్పంచ్ దుర్వ పండరి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మైనార్టీ కార్పొరేషన్ లోన్స్ యూనిట్ పెంచాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



మైనార్టీ కార్పొరేషన్ లోన్స్ యూనిట్ పెంచాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సోమోరే నాగోరావు డిమాండ్ చేశారు. మైనార్టీ కార్పొరేషన్ లోన్స్ యూనిట్ పెంచాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం సూపరింటెండెంట్ వేణుకు వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ కార్పొరేషన్ రుణాలు మాత్రం మండల మొత్తానికి కలిపి మూడ యూనిట్లు ఇవ్వడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. కనీసం దరఖాస్తు చేసుకున్న వారికి మండలంలో మూడు నుంచి 50 యూనిట్లు వరకు పెంచాలని కోరారు. లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షులు మహ్మద్ ఆరిఫ్ పారిక్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు గైక్వాడ్ దిలీప్, నాయకులు పవార్, దూద్‌రాం, షేక్ అజిద్, సూర్యవంశీ, మధుకర్ పాల్గొన్నారు.

## కమిషన్ల కోసమే కేసీఆర్ పథకాలు

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



కమీషన్ల కోసమే కేసీఆర్ పథకాలు అని బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని రాంనగర్‌లో ఏర్పాటు చేసిన శక్తి కేంద్రం కార్నర్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా కాలనీలోని రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రజలను చైతన్యవంతులను చేసే ఉద్దేశంతో ప్రారంభించిన శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్‌కు విశేష స్పందన లభించింది. రాంనగర్‌లో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశ పెట్టె పథకాలు బీఆర్ఎస్ నాయకులకు కమీషన్లు వచ్చే పథకాలుగా ఉంటాయన్నారు. వారి ఉపాధికి మార్గాలున్నారు. 2014లో మన కష్టాలు దూరమవుతాయని, మన బతుకుల్లో మార్పు వస్తుందని అభివృద్ధి ఉపాధి దొరకుతాయని టీఆర్ఎస్ పార్టీని ఎన్నుకున్నామన్నాం కానీ మన బతుకుల్లో ఇంకా చీకటి ఉందని, బీఆర్ఎస్ నాయకుల బతుకుల్లో అభివృద్ధి జరిగింది వారి కుటుంబాలకు ఉపాధి దొరికిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు నల్ల రత్నాకర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ

బేల, ప్రభాతవార్త:



మండలంలోని మసాల(కె) గ్రామ పంచాయతీ పరిధిలోని గసర్ల జంగుబాయి దేవస్థానం పరిధిలో రూ.10లక్షలు ఐటీడీఏ నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఆడే శంకర్, సర్పంచులు చందర్ షప్, నందు, భీంరావు, రైస్ సెంటర్ అధ్యక్షులు పి మోహన్, కమిటీ సభ్యులు, ఐటీడీఏ ఏఈ పాల్గొన్నారు.

## బోధించే గురువులు కరువు..

బోథ్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ కళాశాలలో గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు బోధించే గురువులు లేరు. బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్‌కి స్థానిక ఎమ్మెల్యేకు పలుమార్లు విన్నవించినా లాభం లేకుండాపోయింది. ఈసమస్యపై గత నెలలో నేషనల్ కమిషన్ ఫర్ మైనారిటీ ఢిల్లీకి లేఖ రావడంతో స్పందించిన జాతీయ మైనారిటీ కమిషన్ సమస్యపై దృష్టి సారించాలని తెలంగాణ స్టేట్ బోర్డు ఆఫ్ ఇంటర్ మీడియట్‌కు లేఖ రాస్తూ తొందరలోనే సమస్యలు పరిష్కారమవుతాయని బోథ్ స్థానిక మెంబర్ షేక్ షాకీర్‌కు సమాచారం ఇవ్వడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రేమికుల రోజును బహిష్కరించాలి

**-టీజీవీపీ నాయకులు పిలుపు**

బోథ్, ప్రభాతవార్త:

ఈనెల 14న ప్రేమికుల రోజును బహిష్కరించాలని టీజీవీపీ నాయకులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ప్రేమికుల రోజుకు సంబంధించిన పత్రులను దహనం చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ విదేశీ సంస్కృతి వద్దు స్వదేశీ సంస్కృతి ముద్దు అని అన్నారు. ప్రేమ పేరుతో ఎందరో అమ్మాయిల జీవితాలతో చెలగాటమాడుతున్న లవ్ జియాదుల పేరిట హిందూ అమ్మాయిలను ట్రాప్‌లో పెట్టి ప్రేమ పేరుతో మహిళలను చిత్రహింసలు పెడుతున్నారన్నారు. ప్రేమికుల రోజును బహిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అవునూరి శ్రీనివాస్, అశోక్, అన్వేష్, వినయ్, అజయ్, స్వామి, రవితేజ, ఆకాష్, నవీన్, టీజీవీపీ నాయకులు పాల్గొన్నారు

## హమారా ప్రసాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌పై హమారా ప్రసాద్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ అంబేద్కర్ యువజన సంఘాలు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇలాంటి దేశ ద్రోహుల వల్ల రాష్ట్రంలో, దేశంలో విద్వేషాలు చెలరేగి దేశ భద్రతకు విఘాతం కలుగుతుందన్నారు. ఇలాంటి దేశ ద్రోహులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈకార్యక్రమంలో గాజుల నరేష్, మద్దెల ఆడెల్లు, గాజుల శ్రీకాంత్, పండుగ అరుణ్, గాజుల రాజు, బెక్కం అక్షయ్, గాజుల నరేందర్, నాయకులు పాల్గొన్నారు.

## నమ్మక ద్రోహానికి మారు పేరు బీజేపీ ప్రభుత్వం

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

నమ్మక ద్రోహానికి మారు పేరు బీజేపీ ప్రభుత్వమని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణ పై కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ సోమవారం హైదరాబాద్- విజయవాడ రహదారి దిగ్బంధం, హయత్‌నగర్ రోడ్డుపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు బరుకంటి సుభాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ బోథ్ మండల అధ్యక్షులు అడ్డిగ స్వామి మాదిగలను పోలీసులు అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఎన్ని నిర్బంధాలు, అక్రమ అరెస్ట్ చేసినా మాదిగల లక్ష్యం వర్గీకరణ సాధించేంత వరకు పోరాటం ఆగదన్నారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారం దిశగా ప్రత్యేక చర్యలు

## -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కలెక్టరేట్, ప్రభాతవార్త



ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తుదారులు చేసుకున్న అర్జీల పరిష్కారంలో సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మధుసూదన్ నాయక్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి అర్జీదారులు నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూరు మండలం ఎల్లక్కపేట గ్రామానికి చెందిన చింతల కిష్టయ్య తనకు గ్రామ శివారులో భూమి ఉందని, తన ప్రక్క భూమి వారు కొలతల కోసం దరఖాసుతన చేసుకోగా సంబంధిత అధికారులు టిప్పన్ను పరిగణలోకి తీసుకోకుండా కొలతలు చేసి నాభూమిలోకి రావడం జరిగిందని, ఈ విషయమై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. మంచిర్యాల పట్టణానికి చెందిన దుర్గం స్వామి గర్మిళ్ళ శివారులో పునరావాసం, కులాంతర వివాహం, సహజీవన స్రవంతి, మాజీ సైనికులకు అందించిన భూమిని కొందరు తప్పుడు దస్తావేజులు, పత్రాలతో ఆక్రమించుకున్నారని, ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేవారు. దండేపల్లి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన అక్కల పెద్దయ్య తాను 1992లో సాదాబైనామా ద్వారా గ్రామ శివారులో భూమిని కొనుగోలు చేశానని, ఇటీవల కొందరు మోకాపైకి వచ్చి తమ భూమిగా చెబుతున్నారని, ఈ విసయమై న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నెపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం రాజకుమార్ తన తాతల నుండి గత సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని అటవీ హక్కుల చట్టం క్రింద పట్టా చేసి ఇవ్వాలని కోరుతూ దరఖాస్తూ అందజేశారు. మంచిర్యాల మండల కేంద్రానికి చెందిన రావి మనోహర్ చెన్నూర్ మండలం నాగాపూర్ శివారులో తన సోదరులతో కలిపి జాయింట్ పట్టా కలిగి ఉన్నామని, ఇందులో తన సోదరుడైన రావి లక్ష్మీ నారాయణ మితా వరికి తెలియకుండా భూమిని విక్రయించగా వారు పట్టా చేసుకున్నారని, ఈ లావా దేవిని, పట్టాను రద్దు చేసి ఇట్టి భూమిని జాయింట్ రీస్టోర్ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం రామ కృష్ణాపూర్కు చెందిన అలువార సత్తయ్య, అలవోయిన గంగయ్యలు తమకు చెందిన భూమి రైల్వే బ్రిడ్జి క్రింద పోగా సంబంధిత నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి గ్రామానికి చెందిన వంగల సత్యనారాయణ తన గ్రామ శివారులో గల భూమిని కొందరు కబ్జాదారులు దౌర్జన్యంగా ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని, ఈ విసయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం ఆంగ్రాజిపల్లి గ్రామానికి చెందిన రత్న రోహిత్, రత్న సత్యనారాయణ రెడ్డి తమకు చెందిన పట్టా భూమిని బ్లాక్లిస్ట్లో చేర్చడం జరిగిందని, దీనిని సవరించాలని కోరుతూ వేర్వేరుగా దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన బాడి రాజమల్లు తనకు నస్పూర్ శివారులో గల భూమిని కొందరు ఆక్రమించుకున్నారని, దీనిపై విచారణ జరిపి నూతన పట్టాదార్ పాస్ పుస్తకంతో పాటు ధరణి వెబ్సైట్లో తన పేరు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం తీగల్పహాడ్ గ్రామానికి చెందిన గుర్రాల వంశీకృష్ణ తన తాత పేరిట గల ఇంటిని తమ పేరిట మార్చుకున్నాడని, దీనిపై విచారన జరిపి న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్కు చెందిన ఆకుల సతీష్ తమ ఏరియాలో మీ-సేవ లేనందున ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ ప్రాంతానికి ఒక మీ-సేవ కేంద్రాన్ని మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలానికి విద్యావాలంటీర్లు తమకు అందించవలసిన వేతనాలను త్వరగా అందించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. దండేపల్లి మండలం మేదరిపేట గ్రామానికి చెందిన బైరి పోచమల్లు కూలీపని చేసుకుంటూ జీవించే నిరుపేద దళిత కుటుంబానికి చెందిన తనకు ప్రభుత్వం అందిస్తున్న దళిత బంధు అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తు పై క్షుణ్ణంగా పరిశీంచి సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కారం దిశగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైస్‌మిల్లర్లు సిఎంఆర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

కలెక్టరేట్, ప్రభాతవార్త



రైస్ మిల్లర్లు సిఎంఆర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) మధుసుదన్ నాయక్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు, రైస్ మిల్లర్ల యాజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు వారికి కేటాయించిన ప్రకారం సిఎంఆర్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని, ఈ నెల 28వ తేదీలోగా రబి 2021-22, ఖరీఫ్ 2021,22 సంబంధిత మొత్తం సిఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయాలని, లేని పక్షంలో తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రబి 2021-22నకు సంబంధించి ఇంటర్మిడియట్ గోదాములో భద్రపరిచిన 22వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మిల్లర్లు తీపసుకొని సిఎంఆర్ పూర్తి చేసి వెంటనే ప్రభుత్వానికి అందించాలని ఆదేశింఆచరు. రైస్ మిల్లర్లు తమకు కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేపేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్‌కుమార్, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నల్మాసు కాంతయ్య, బాయిల్ రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో బ్యాంక్ ఎదుట సీపీఐ నాయకుల ధర్నా

బెల్లంపల్లి, ప్రభాతవార్త



సీపీఐ ఆధ్వర్యంలో బెల్లంపల్లి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. తదుపరి రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ మిట్టపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వము నరేంద్రమోడి అధానికి ప్రభుత్వ రంగ సంస్థలు కట్టబెడుతూ ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం చేస్తూ అధానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. కాబట్టి అధాని మీద మని లాండరింగ్ కేసు నమోదు చేసి జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సీపీఐ పార్టీ, ఎఐటీయుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి భారత కమూనిస్టు పార్టీ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ డిఆర్ శ్రీధర్ అధ్యక్షతన వహించారు. ఇందులో ఏఐటియూసి బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, బెల్లంపల్లి పట్టణ సహాయ కార్యదర్శి బియ్యాల ఉపేందర్, బికేఎంయు జిల్లా కార్యదర్శి గుండా చంద్రమాణిక్యం, సీపీఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటియూసి ఆధ్వర్యంలో ధర్నా

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

కేంద్రంలోని బిజేపి ప్రభుత్వం నరేంద్రమోడి అధానికి ప్రభుత్వ రంగ సంస్థలు కట్టబెడుతూ ప్రైవేటీకరణ చేస్తూ అధానికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఏఐటీయూసీ నాయకులు మండిపడ్డారు. సోమవారం రోజున పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్లో ఏఐటీయూసి అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు మాట్లాడుతూ అధాని మీద మని లాండరింగ్ కేసు నమోదు చేసి జాయింట్ పార్లమెంటరీ కమిటీ వేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి ఎండీ అక్బర్ అలీ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకయాల లింగయ్య, మిట్టపెల్లి పాల్ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల వార్త



# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

నేరడిగొండ, ప్రభాతవార్త:



యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని డీఎస్పీ నాగేంద్ర అన్నారు. సోమవారం పోలీసు స్టేషన్‌లో డీఎస్పీ నాగేంద్ర, సీఐ నైలు, ఎస్సై సాయన్న విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. నేటి యువత మత్తు పదార్ధాలకు బానిసై బలైపోతున్నారన్నారు. యువత మత్తు పదార్ధాల వలలో చిక్కుకపోవద్దన్నారు. అలాగే సైబర్ నేరగాళ్లు వివిధ సంస్థల ద్వారా కాల్ చేసి ఓటీపీ ఇతర వివరాలు అడిగిన ఇవ్వవద్దన్నారు. ఒక వేళ ఓటీపీ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కితే మీ డబ్బులు మీ ఖాత నుంచి మాయమైపోతాయన్నారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. నిరసనలు వ్యక్తం చేయడం కోసం హైవే దిగ్బంధం చేస్తే సహించేది లేదన్నారు. గంజాయి స్మగ్లర్లు ఇతర మత్తు పదార్ధాలు స్మగ్లింగ్ చేసే వాళ్లు యువ సమాజాన్ని మత్తు పదార్ధాలకు బానిస చేస్తున్నారన్నారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో పోలీసులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలి

## -మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్

నస్పూర్, ప్రభాతవార్త



రాబోయే శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సీతారాంపల్లి గోదావరి పుష్కర ఘాట్‌కు పుణ్యస్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం మున్సిపల్ అధికారులతో కలిసి గోదావరి పుష్కర ఘాట్‌ను చైర్మన్ సందర్శించారు. పారిశుద్ధ్య సిబ్బంది గోదావరి తీరంతో పాటు రహదారికి ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని ఎప్పటికప్పుడు తొలగించాలని, భక్తుల సౌకర్యార్థం గోదావరికి వచ్చే రహదారికి ఇరువైపులా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పుణ్యస్నాలకు వచ్చే భక్తులు తమ వెంట ప్లాస్టిక్ సంబంధిత వస్తువులు తీసుకురావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్.ఓ సతీష్, వార్డు ఆఫీసర్లు లక్ష్మయ్య, నర్సింహులు, పి.మోమన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివి లక్ష్యాన్ని సాధించాలి

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేట పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సోమవారం లీడ్ ఇండియా వారి ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం ఆశయాల మేరకు విద్యార్థులు ప్రగతి పథంలో ముందుకెళ్లాలని పట్టుదలతో అను కున్న లక్ష్యాన్ని సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో విద్యార్థులకు నిర్వహించిన లీడ్ ఇండియా వ్యక్తిగత వికాస తరగతుల కార్యక్రమంలో లక్షెట్టిపేట మండల విద్యాధికారి కే.రవీందర్ విద్యార్థులకు తెలియాజేశారు. పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థులకు ఇలాంటి వ్యక్తిత్వ వికాస తరగతులు చాలా ఆశయాలు నెరవేరాలని లీడ్ ఇండియా ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలోనూ నిర్వహిస్తూ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నామని లీడ్ ఇండియా మాస్టర్ ట్రైనర్ పి.శ్రీనివాస్, జే.తిరుపతి, ఇ.నరసింహ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ గౌరవాధ్యక్షులు రమేష్ చంద్‌జైన్, డైరెక్టర్లు పెట్టం తిరుపతి ఎంబడి రమేష్, పాఠశాల ప్రిన్సిపల్ చిందం చంద్రశేఖర్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రగతి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఇసుర్రాళ్ల గుట్టవద్ద నిర్మిస్తున్న మిషన్ భగీరథ వాటర్‌ట్యాంక్ సంపును జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సోమవారం రోజు పరిశీలించారు. రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడికి ఇబ్బందులు కలుగకుండా చూడాలని పనులను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే వెంకటాద్రిపేట్‌లోని వైకుంఠదామాలను పరిశీలించి అన్ని సౌకర్యాలు, పార్కు ఏర్పాటు చేయాలని అన్నారు. పట్టణ ప్రకృతి వనాలు సందర్శించి ప్లాన్ ప్రకారం మొక్కలను నాటి సంరక్షించాలన్నారు. పట్టణ ప్రకృతి వనం సరిగా లేకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. 1,2,3,5,6 వార్డులలో కలెక్టర్ సందర్శించి డ్రైనేజీలను పరిశీలించి ఎప్పటికప్పుడు కాలువలు శుభ్రంగా ఉంచాలని, పారిశుద్య నులు సక్రమంగా నిర్వహించాలన్నారు. వారంలోగా ప్రకృతి వనాల ఏర్పాటు పూర్తిచేయాలని మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట కౌన్సిలర్‌లు, ఏఈలు తదితరులు ఉన్నారు.

# విజ్ఞానశాస్త్ర శిక్షణను సందర్శించిన జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని వశిష్ట పాఠశాలలో టెక్ మహీంద్ర సైన్స్ అకాడమి ఆధ్వర్యంలో భౌతిక, జీవశాస్త్ర ఉపాధ్యాయులకు ఫిబ్రవరి 10 నుంచి 13 వరకు నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు విజ్ఞానశాస్త్ర ఉపాధ్యాయులు ప్రయోగాల ద్వారా మరింత సమర్థవంతంగా బోధించడానికి ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు చక్కగా ఉపయోగపడతాయని అన్నారు. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పాఠశాలలోని విద్యార్థులకు ప్రయో గాలు చేయిస్తూ బోధించాలని, అప్పుడే ఈ శిక్షణ ఉద్దేశం నెరవేరుతుందని తెలిపారు. భౌతిక, జీవశాస్త్ర ఉపాధ్యాయులకు రూ.6000 విలువగల సైన్స్ కిట్లను ఉచితంగా అందజేశారు. ఈ శిక్షణను ఇచ్చే టెక్ మహీంద్ర సైన్స్ అకాడమి, ట్రస్ట్ వారిని కలెక్టర్ అభినందించారు. విద్యార్థులకు ప్రయోగాల ద్వారా ప్రత్యక్ష అనుభవాన్ని కలిగించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అకాడమి ప్రాజెక్టు డైరెక్టర్ స్రవంతి, విషయ నిపుణులు రేవతి, సత్యనంద్, బాకర్,డిఎస్‌వో వినోద్ కుమార్, వశిష్ట పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్‌గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ రమేష్, సైన్స్ ఫోరం సభ్యులు కూన రమేష్, నారాయణవర్మ, బచ్చు శ్రీనివాస్, రమాదేవి, అరవింద్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్యం అందమైనది..
## బాలల పరిరక్షణ మనందరి బాధ్యత

సారంగాపూర్, ప్రభాతవార్త :



బాల్యం అందమైనదని, దానిని కాపాడుకోవాల్సిన బాద్యత అందరిపై ఉందని బాలల పరిరక్షణ అధికారి సగ్గం రాజు అన్నారు. సోమవారం రోజు సారంగాపూర్ మండలంలోని స్వర్ణ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని, వారి పరిరక్షణ బాధ్యత ప్రతీ ఒక్కరిలో ఉండాలన్నారు. 18 సంవత్సరాల అమ్మాయికి 21 సంవత్సరాల అబ్బాయికి వయస్సు వచ్చిన తర్వాతనే వివాహాలు చేసుకోవాలన్నారు. అనంతరం సూపర్‌వైజర్ విజయ గౌరీ మాట్లాడుతూ పోషణలోపం లేకుండా ప్రతీ ఒక్క అమ్మాయి సమతుల్య ఆహారాన్ని అందరూ తీసుకోవాలని, ముఖ్యంగా ఆడపిల్లలు రక్తహీనత లేకుండా పండ్లు, పాలు, ఆకుకూరలు ఎక్కువ మోతాదులో తీసుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని, అనాథలైన పిల్లలను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 1098 సిబ్బంది రాజ్‌కుమార్, పద్మ ప్రిన్సిపాల్ సంగీత, ఆర్డెన్ వసంత్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినిలతో బేటీ బచావో బేటీ పడావో ప్రతిజ్ఞ చేయించారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ.15 వేల విరాళం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :



నిర్మల్ మండలం చిట్యాల గ్రామం పరిధిలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయానికి డాక్టర్ దేవెంధర్‌రెడ్డి విరాళం అందజేశారు. సోమవారం ఆలయ కమిటి సభ్యులకు రూ.15 వేల నగదు అందజేశారు. అనంతరం వారికి కుంభాభిషేక మహోత్సవానికి హాజరు కావాలని కమిటి సభ్యులు ఆహ్వానపత్రిక అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, మాల ధారణ స్వాములు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ప్రజా ఫిర్యాదులలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి సోమవారం రోజు గ్రీవెన్స్‌సెల్‌లో ఏర్పాటుచేసిన ప్రజావాణిలో జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో 16 దరఖాస్తులు వచ్చాయని, వీటిని తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ప్రతీసోమారం నిర్వహించే ప్రజావాణి జిల్లాతోపాటు మండలాల్లో కూడా నిర్వహించడం జరుగుతుందని, తహసిల్దార్‌లందరూ అందుబాటులో ఉండి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని, మండలాల్లో పరిష్కారం కాని సమస్యలను జిల్లాలో పరిష్కారం కొరకు ప్రజావాణిలో పరిష్కరించుకోవాలన్నారు. ఇందులో అదనపు కలెక్టర్‌లు హేమంత్‌బోర్కడే, రాంబాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర నృత్య ప్రదర్శనలో 2వ స్థానంలో భాష్యం స్కూల్ విద్యార్థిని

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఇండియన్ క్లాసిక్ డ్యాన్స్ కాంపిటీషన్‌లో రాష్ట్రస్థాయిలో రెండవ బహుమతిని జిల్లా కేంద్రంలోని భాష్యంస్కూల్ విద్యార్థిని బిక్క తన్మయి సొంతం చేసుకుంది. ఈనెల 12న హైదరాబాద్ రాష్ట్ర రాజధానిలోని కూకట్‌పల్లి పిఎన్‌ఎం కళాభవన్‌లో ఇండియన్ క్లాసికల్ డ్యాన్స్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ పోటీలో రాష్ట్రస్థాయి రెండవ బహుమతి రావడంతో విద్యార్థిని తల్లితండ్రులు బిక్క స్వాతి శంతన్లు, ఆమె నాట్య గురువు నవ్యసింగినేని, భాష్యం లీడ్ స్కూల్ ఉపాధ్యాయులు యాజమాన్యం సోమావరం తన్మయిని అభినందించారు. కాగా విద్యార్థిని బిక్క తన్మయిది ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మండలంలోని కుచ్లాపూర్ స్వగ్రామం.

# నిర్మల్ వార్త

## సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి

సారంగాపూర్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని దేవినగర్ తండాలో సోమవారం రోజున సేవాలాల్ సేన కమిటి ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల గురించి చర్చించడం జరిగింది. ఈనెల 15వ తేది బుధవారం రోజున ఘనంగా ఉత్సవాలు జరుపుకోవాలని నిర్ణయించారు. బంజారా సోదరి సోదరీమణులు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. వేడుకలు జరుగు స్థలం అడెల్లి పోచమ్మ దేవి నగర్ తాండాలో ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ రాథోడ్ దత్తురామ్, సేవాలాల్ సేన మండల అధ్యక్షులు జాదవ్ ప్రకాష్, సేవాలాల్ సేన వర్కింగ్ ప్రసిడెంట్ జాదవ్ వినోద్, ఉపాధ్యక్షులు చావన్ భీమ్‌రావు, రాథోడ్ అంబాజీ, ఉప సర్పంచ్ జాదవ్ శంకర్, జాదవ్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్దే మా లక్ష్యం

- సర్పంచ్ సుజాత నర్సారెడ్డి

సారంగాపూర్, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని సారంగాపూర్ గ్రామ అభివృద్దే మా లక్ష్యమని గ్రామ సర్పంచ్ సుజాత నర్సారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెండా గల్లిలో రూ.10 లక్షల ఈజీయస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు సుమారు 50 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు మురికి కాలువ పనులు చేపట్టామన్నారు. రాబోయే రోజుల్లో అన్ని వీధుల్లో సీసీ రోడ్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలు రోడ్లపై చెత్త వేయకుండా పంచాయతీ ట్రాక్టర్‌లోనే వేసి పరిశుభ్రతను పాటించి ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని గ్రామస్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ దేవి ముత్యం, పంచాయతీ సెక్రటరి గోపికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## సంఘ అభివృద్దికి పాటుపడండి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఆరె కుల సంఘ అభివృద్దికి పాటు పడాలని బీజేపీ బాల్కొండ పాలక్ ఇంచార్జి రామారావు పటేల్ అన్నారు. సోమవారం భైంసాలోని ఎస్ఎస్ కాటన్ ఫ్యాక్టరీలో ఆరె సంఘం జిల్లా కార్యవర్గ అభినందన సభ ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆరె కుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు జేకె సుదర్శన్‌పటేల్, గౌరవ అధ్యక్షులు విఠల్ పటేల్‌తో పాటు కార్యవర్గ సభ్యులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు సోలంకి భీంరావు, భోజారాం పటేల్, వెంకట్‌రావు పటేల్, సుభాష్ పటేల్, సందీప్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీకి వినతి

కెరమెరి,ప్రభాతవార్త :

కెరమెరి మండలంలోని బోపాటర్ గ్రామ పంచాయతీ రాంనగర్ గ్రామసుథలు మా గ్రామానికి మంచి నీటి సౌకర్యం, రోడ్డు సౌకర్యం కల్పించాలని ఎంపీపీ పెందూర్ మోతిరాంను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సానుకూలంగా స్పందించి మీ గ్రామానికి వచ్చి మీ సమస్యలను ప్రత్యేక్షంగా వీక్షించి దసల వారిగా పరిష్కారం చేయుటకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాగ్మారే శివాజి, కేళిబి ఉప సర్పంచ్ పవర్ జల్పత్, సంబంత్వద్ శివాజి, గంటెవాడ్ బాలాజీ, కేర్బా గోసే సురేష్ మాజి ఉప సర్పంచ్ పాల్గొన్నారు.

# రాచ బాటలో అక్రమ రవాణా - అరికట్టాలని ఫిర్యాదు

**- విచారణకు ఆదేశించిన జిల్లా కలెక్టర్**
**- అధికారులనే పావులుగా వాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఆరోపణ**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ ఇసుక క్వారీ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని జిల్లా కలెక్టర్‌కు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోదావరిఖని ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. అక్రమంగా ఇసుక రవాణా జరగకుండా సాండ్ టాక్సీ ద్వారానే అనుమతి ఇవ్వాలని వారు ఇచ్చిన ఫిర్యాదులో కోరారు. అంతర్గాం మండలం గోలివాడ సమీపంలోని ఇసుక రీచ్ నుంచి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందని వారు కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. అంతర్గాం మండల రెవెన్యూ అధికారులు కావాలని కొన్ని ప్రాంతాలకు ఇసుక అవసరం ఉందని, ఇక్కడి నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని వారు ఆరోపించారు. కొన్ని రాజకీయ ఒత్తిడిలతో మండల స్థాయి అధికారులు ఇలా అక్రమంగా ఇసుక రవాణాకు సహకరి స్తున్నారని వారు కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. 2012వ సంవత్సరం నుంచి ఇక్కడి నుంచి సాండ్ టాక్సీ విధానంతో ప్రభుత్వానికి టాక్సీ చెల్లించాలని, అలా చెల్లించిన వారికి ఇసుక సరఫరా చేస్తే ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని, ఇటు సుమారు 1400 మంది పేదలకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. రాజకీయ నాయకుని ఒత్తిడి వల్ల గోదావరిఖని పట్టణానికి చెందిన మున్సిపల్ అధికారులు ఇసుక కోసం లేఖ వ్రాసినట్లు, అలాగే మరో స్వచ్ఛంద సంస్థ పేరుతో కొన్ని వందల ట్రాక్టర్ల ఇసుక కావాలని కొన్ని లేఖలు సృష్టించి ఇలా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ పేద కార్మికులకు ఉపాధి లభించకుండా స్థానిక ప్రజాప్రతినిధులు అక్రమాలను ప్రోత్సహిస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, గోదావరిఖని ట్రాక్టర్ యాజమానుల అసోసియేషన్ నాయకులు కలెక్టర్ణఉ కోరారు. ఈ మేరకు కలెక్టర్ విచారణ జరిపించడానికి సానుకూలంగా స్పందించారని, ఫిర్యాదు చేసిన సదరు నాయకులు తెలిపారు. ఈ ఫిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రామగుండం నగర పాలక సంస్థ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, ట్రాక్టర్ యాజమానుల సంఘం ప్రతినిధులు ఉమ్మెత్తుల దేవేందర్ రెడ్డి, మేకల పోశం, డి.ప్రతాప్ రావు, ఆర్.కిరణ్ కుమార్, ఎ.సంపత్ రెడ్డి, సిహెచ్.రాజిరెడ్డి, ఆరెపల్లి హరీష్, పెద్ది రాజు, గజవెల్లి వేణు, కుమారస్వామి తదితరులున్నారు. కాగా గత కొంత కాలం నుంచి గుట్టుగా నడుస్తున్న ఈ ఇసుక అక్రమ రవాణాపై ఎట్టకేళకు జిల్లా కలెక్టర్ విచారణ జరిపిస్తామని ప్రకటించడం సంచలనంగా మారింది.

# పరిష్కారం కోసం ప్రజల గొంతును అసెంబ్లీలో వినిపించిన ప్రతిపక్షనేత

**- 18అంశాలపైన మాట్లాడిని శ్రీధర్‌బాబు**

*మంథని - ప్రభాతవార్త*

తెలంగాణ శాసనసభ చివరి బడ్జెట్‌సమావేశం వాడీవేడిగా ముగిసినను ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకరావటంలో భాగంగా అసెంబ్లీ సమావేశంలో దాదాపు 18 అంశాలపైన ప్రతిపక్ష ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సఫలీకృతుడైనాడు. బడ్జెట్ సమావేశంలో భాగంగా వీలుచిక్కినపు ృడల్లా ఎమ్మెల్యే శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం సమస్యలతో పాటు రాష్ట్ర స్థాయిలో ప్రధాన సమస్యలపైన ఆయన మాట్లాడి ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చాడు. వీటిలోముఖ్యంగా ఉద్యోగులకు సంబంధించిన సిపిఎస్ రద్దు విషయం ఉపాధ్యాయుల బదిలీల విషయం, విద్యుత్ ఛార్జీలపెంపు ఎసిడి ఛార్జీల గురించి మాట్లాడటం జరిగింది. అదేవిధంగా దేవాలయాల అభివృద్ధికి నిధులు కేటాయింపు గురించి, కాళేశ్వరం ప్రాజెక్టుతో నష్టపోతున్న రైతుల గురించి ముంపు గ్రామాల గురించి ఆయన సభలో వివరంగా మాట్లాడారు. సింగరేణి సంస్థ భూనిర్వాసితుల సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ఆర్‌అండ్‌ఆర్ సమస్యల పరిష్కారం చూపెట్టాలని ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుక చ్చారు. మున్నూరు కాపు భవనాలు ఏర్పాటు చేయాలని హైదరాబాద్‌లో మున్నూరు కాపు సంక్షేమభవనం ఏర్పాటు చేసేవిధంగా స్థలం కేటాయించా లని గౌడకులస్థులకోసం వారి సంక్షేమం కోసం ప్రత్యేకంగా నిదులు కేటాయిం చాలని ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుక చ్చారు. న్యాయవాదుల సంక్షేమం కోసం కొత్త కోరు ్టల ఏర్పాటు 41సిఆర్‌పిసి పైన 80అడినషనల్ కోర్టుల మంజూరు కోసం ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చారు. అదేవిధంగా రైతులకు త్రీఫేస్ కరంటు 24గంటలు ఇవ్వాలని, జర్నలిస్టుల హెల్త్‌కార్డులు నిమ్స్‌తో పాటు అన్ని కార్పోరేట్ ఆసుపత్రిలో పనిచేసేవిధంగా చూడాలని కోరారు. మన ఊరు మన బడి కింద ప్రతిపాఠశాలను నిధులు కేటాయించాలని, మహిళా యూనివర్శిటీని ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లించాలని ఆయన అసెంబ్లీలో డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని నిరుదో ్యగులకు నిరుద్యోగభృతిని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపాలిటిలో ఖాళీలను భర్తీచేయాలని, మంథని మున్సిపాలిటిలో టాక్స్‌లు శాస్త్రీయబద్దంగా లేవని వాటిని సరిచేయాలని కోరారు. మెప్మాద్వార మహిళా గ్రూపులకు వడ్డీలేని రుణాలు చెల్లించాలని ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చారు.



మంథనిలో డంపింగ్ యార్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, వైకుంఠ దామాలకు నిధులు కేటాయించాలని ఆయన కోరారు. అదేవిధంగా మంథని నియోజకవర్గంలో పీడీ కళాశాలను ఏర్పాటు చేయాలని, మహాదేవపూర్ డిగ్రీ కళాశాలకు నిధులు కేటాయించాలని, పాలిటెక్నిక్ కళాశాలకు నూతన కోర్సులు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. చిన్నకాళేశ్వరం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు కాన్సెంట్‌అవార్డు ప్రకటించి పరిహారం ఇవ్వాలని పోతారం, దామెరకుంట వద్ద లిఫ్టులు ఏర్పాటుచేసి రైతులకు సాగునీరు అందించాలన్నారు. చివరి బడె ్జట్ సమావేశాల్లో మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు తనదైన శైలీలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, రైతులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు మంథని నియోజకవర్గంలోని సమస ్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకరావటం పట్ల పలు వర్గాల వారు ఆయనను అభినందిస్తున్నారు.

# మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో ఎల్‌డిఎస్ సంస్థ ప్రతినిధి బృందం భేటీ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల విదేశి ప్రతినిధి బృందం సభ్యులు ప్రశంసించారు.ల్యాబర్ డిసెన్స్ సంస్థ (ఎల్‌డిఎస్) కోరం ఆఫ్ ది 12 ప్రెసిడెంట్ డిటర్ ఎఫ్ ఉక్ డార్ఫ్,ఆసియా ఏరియా ప్రెసిడెంట్ జాన్సన్,ఆసియా ఏరియా మేనేజర్ జాన్ గుట్టి,ఎల్‌డిఎస్ సభ్యులు జితేంధర్,శంకర్ లూక్ సోమవారం నాడు హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో సమావేశం అయ్యారు.రాష్ట్రంలో విద్య,వైద్య రంగాలకు సంబంధించి పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాలు,మైనార్టీల కోసం రెసిడెన్షియల్ పాఠశాలలు,వారికి అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రతినిధులకు మంత్రి కొప్పుల ఈశ్వర్ వివరించారు.ఇప్పటికే ధర్మపురి నియోజకవర్గం పరిధిలో ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులు, అంగన్వాడీ కేంద్రాలను పరిశీలించామని సభ్యులు చెప్పారు.తెలంగాణలో విద్య,వైద్య సేవలతో పాటు వ్యవసాయం, సాగు నీటి రంగాల ప్రగతితో పాటు, మైనార్టీల కోసం అమలు చేస్తున్న కార్యక్రమాలను ఎల్‌డిఎస్ సభ్యులు ప్రసంశించారు.తమ వంతు ఆయా రంగాలకు మానవతా సహాయం అంద జేస్తామని హామీ ఇచ్చారు.అదే విధంగా ఈనెల 18 నుంచి మార్చి 3వ తేది వరకు అమెరికలో నిర్వహించనున్న రూట్స్ టెక్ ఎక్స్‌పో-2023లో తెలంగాణ ప్రభుత్వం తరపున పాల్గొనాల్సిందిగా మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎల్‌డిఎస్ సభ్యులకు మంత్రి కొప్పుల ఈశ్వర్ మెమోంటో అందజేసి శాలువాతో సత్కరించారు.

# ఎల్లంపల్లి భూ నిర్వాసితులకు ఆర్‌అండ్ ఆర్ ప్యాకేజీ చెల్లించాలి

**- మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కోరిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



ఎల్లంపల్లి భూనిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ చెల్లించాలని రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కోరారు. ఆదివారం హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కలిశారు. వేంనూర్, కుక్కలగుడూర్, ముర్మూర్, ఉండెడ, ఎల్లంపల్లి, పొట్యాల, మద్దిర్యాల గ్రామాల ఎల్లంపల్లి భూనిర్వాసితుల ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ 22 కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టాలని కోరారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్‌లు కోల లత, గుమ్ముల రవీందర్, బారదవేని స్వామి, ఎంపిటిసి మస్కం శ్రీనివాస్ తదితరులున్నారు.

# సిఎం పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

**-- మంత్రి కొప్పుల ఈశ్వర్**

*మల్యాల, ప్రభాత వార్త:*



సిఎం కేసీఆర్ ఈనెల 15న కొండగట్టు అంజన్న క్షేత్ర పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సంక్షేమ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సోమవారం ఆయన మల్యాల మండలం కొండగట్టు ఆలయంలో సిఎం రాక సందర్భంగా చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. నాచుపల్లి జెఎన్‌టియు వద్ద హెలిప్యాడ్ తో పాటు బస్ మార్గంలో కొండపైకి చేరే దారితో పాటు బేతాళ స్వామివారి ఆలయం, ఆలయ పరిసరాలు, కొనేరు యాగశాలను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. సిఎం రాక సందర్భంగా పోలీస్ సిబ్బంది, అధికారులు పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయనతో పాటు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవి శంకర్, జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, జిల్లా ఎస్‌పి భాస్కర్, డిఎస్‌పి ప్రకాష్, జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, టిఆర్ఎస్ అధ్యక్షులు జనగం శ్రీనివాస్, ఆలయ ఈవో టంకశాల వెంకటేష్, ఆర్‌డివోలు తహశీల్దార్లు పాల్గొన్నారు.

# రామగిరిలో మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పర్యాటన

*రామగిరి,ఫిబ్రవరి13,ప్రభాతవార్త*



రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి ఏఐసీసీ కార్య దర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు పర్యటించి కార్యకర్తలో ముచ్చటించారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలో పలు వివాహాది వేడుకల్లో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యదవ్, జిల్లా సీనియర్ నాయకులు వనం రాంచందర్ రావుతో కలిసి పాల్గోన్న ఆయన నూతన వధూవరులను ఆశీర్వధించారు. అనంతరం వనం రాంచందర్ రావు ఇంటికి వెళ్లి టీ తాగి కాసేపు కార్యకర్తలతో ముచ్చటించారు. ఈసందర్భంగా కల్వచర్ల గ్రామంకు చెందిన సీనియర్ నాయకులు బొల్లవరం భాస్కర్ రావు, గ్రామా అధ్యక్షులు కొలిపాక సారయ్యలు కలిసి ఆత్మీయంగా పలకరించారు. అదే విధంగా పలువురు నాయకులను పలకరించారు.